1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 277 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 22 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 277 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 22 September 2025 PAGES : 8 PRICE : 3/-

## ఉప్పు నీరు చేరి పాడైన కొబ్బరి తోటలను స్వయంగా పరిశీలిస్తా

**కోనసీమలోని శంకరగుప్తం ప్రాంతంలోని కొబ్బరి తోటల్లోకి తరచు ప్రవేశిస్తున్న సముద్రపు నీరు**
**సముద్రపు ఉప్పు నీరు కారణంగా దెబ్బతింటున్న కొబ్బరి తోటలు**
**దసరా తర్వాత స్వయంగా ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోనసీమలోని శంకరగుప్తం ప్రాంతంలో సముద్రపు నీటి ప్రవాహానికి గురై దెబ్బతిన్న కొబ్బరి తోటలను స్వయంగా పరిశీలించనున్నట్లు ప్రకటించారు. సముద్రపు పోటు సమయంలో వైనతేయ పాయ నుంచి శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ద్వారా ఉప్పు నీరు తోటల్లోకి చేరడంతో వేల ఎకరాల్లో కొబ్బరి చెట్లు దెబ్బతిన్న సంఘటన తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు.
ఈ నేపథ్యంలో కేశనపల్లి, కరవాక, గొల్లపాలెం, గోగన్నమఠం, శంకరగుప్తం వంటి 13 గ్రామాల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "రైతుల ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను. దసరా తర్వాత స్వయంగా ఈ ప్రాంతాలను రైతులతో కలిసి పరిశీలిస్తాను. తోటల పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకుంటాను" అని ఆయన అన్నారు.
ఈ సమస్యకు పరిష్కారం కనుగొనడం కోసం వివిధ శాఖల అధికారులతో పాటు కొబ్బరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలతో కూడా చర్చలు జరిపి తగిన చర్యలు చేపట్టనున్నట్లు పవన్ స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన ఈ ప్రకటనతో నష్టపోయిన తోటల విషయంలో ప్రభుత్వం స్పందిస్తుందన్న ఆశ రైతుల్లో నెలకొంది.

## ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందేలా చర్యలు: మంత్రి లోకేశ్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)**
రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ అంటే ఒక స్వచ్ఛంద సంస్థ కాదని.. లక్షలాది మంది పేదల బతుకుల్లో వెలుగులు నింపిన ఆశా కిరణమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆర్డీటీ వంటి మానవతా సంస్థకు తాత్కాలికంగా ఇబ్బందులు వచ్చాయని.. వాటిని శాశ్వతంగా పరిష్కరించి సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. కేంద్ర -మిగతా 2లో

## పొరుగు దేశాలు కలిసి ఉండాలట.. పాక్ ప్రధాని సూక్తులు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 21)**
పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశంపై మరోసారి విషం చిమ్మారు. ఈ సమస్యను పరిష్కరించకుండానే భారత్- పాక్‌ల మధ్య సాధారణ సంబంధాలు ఏర్పడతాయని ఎవరైనా విశ్వసిస్తున్నారంటే.. వారు భ్రమలో జీవిస్తున్నట్లేనని వ్యాఖ్యానించారు. లండన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు అవాకులు చవాకులు పేలారు. ప్రాంతీయంగా శాంతిని -మిగతా 2లో

# నేటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుంది

**దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానున్నట్లు ప్రధాని మోదీ ప్రకటన**
**నవరాత్రుల తొలి రోజైన సోమవారం నుంచి కొత్త రేట్లు అమలు**
**భారీగా తగ్గనున్న నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు**
**అమల్లోకి రానున్న 5%, 18% రెండు శ్లాబుల కొత్త జీఎస్టీ విధానం**
**పేదలు, మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనమని వెల్లడి**



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 21)**
దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీపికబురు అందించారు. నవరాత్రుల తొలి రోజైన సోమవారం (సెప్టెంబర్ 22) నుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానుందని ప్రకటించారు. కొత్తగా అమలవుతున్న జీఎస్టీ సంస్కరణల వల్ల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయని, ఇది ప్రజలకు ఒక 'పొదుపు పండగ' అవుతుందని ఆయన అభివర్ణించారు. దేశ చరిత్రలో నూతన అధ్యాయానికి ఇదే నాంది అని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.
కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రావడం వల్ల ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులను తక్కువ ధరలకే సులభంగా కొనుగోలు చేయవచ్చని ప్రధాని తెలిపారు. "ఇది ప్రతి భారతీయుడికి ఒక జీఎస్టీ పొదుపు పండగలాంటిది," అని ఆయన అన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయం వల్ల ముఖ్యంగా పేదలు, -మిగతా 2లో

## నారావారిపల్లె ప్రాజెక్టుకు 'స్కోచ్ గోల్డెన్ అవార్డు'.. సీఎం చంద్రబాబు స్పందన

**సీఎం చంద్రబాబు సొంత ఊరి ప్రాజెక్టుకు జాతీయ పురస్కారం**
**హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు**
**ప్రాజెక్టు కింద 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు**
**కేవలం 45 రోజుల్లోనే పనులు పూర్తి చేసిన అధికారులు**
**ఢిల్లీలో అవార్డు అందుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత గ్రామమైన నారావారిపల్లెలో చేపట్టిన 'స్వర్ణ నారావారిపల్లె' ప్రాజెక్టుకు ప్రతిష్ఠాత్మకమైన 'స్కోచ్ గోల్డెన్ అవార్డు' లభించింది. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల సీఎం ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ లో స్పందించారు. "స్వర్ణ నారావారిపల్లె ప్రాజెక్టుకు మొదటి సంవత్సరంలోనే స్కోచ్ గోల్డెన్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ అద్భుతమైన విజయం వెనుక ఉన్న బృందాన్ని, ప్రతి ఒక్కరినీ, ప్రతి కుటుంబాన్ని నేను అభినందిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కేవలం 45 రోజుల్లోనే 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేశామని, ఇది కర్బన ఉద్గారాలను తగ్గించి హరిత స్వర్ణాంధ్రకు మార్గం సుగమం చేస్తుందని సీఎం తెలిపారు. ఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు కలిసి ఈ అవార్డును అందుకున్నారు. ఈ గుర్తింపు రావడం పట్ల జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆనందం వ్యక్తం చేశారు. అధికారులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు.ఈ ప్రాజెక్టు కింద మొత్తం రూ. 20.68 కోట్ల వ్యయంతో 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు బిగించారు. ఇందులో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద కేంద్ర ప్రభుత్వం రూ. 10.19 కోట్లు -మిగతా 2లో

## సంజీవని పథకంతో ప్రతి కుటుంబానికి రూ.25లక్షల మేర లబ్ధి: మంత్రి గొట్టిపాటి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)**
పేదల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ సీఎం చంద్రబాబు ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తెస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు కాని సంక్షేమ కార్యక్రమాలు ఒక్క ఏపీలోనే అమలవుతున్నాయని చెప్పారు. అద్దంకిలో 120 మంది లబ్ధిదారులకు దాదాపు రూ.70లక్షల మేర ముఖ్యమంత్రి సహాయనిధి చెక్‌లను ఆయన అందజేశారు. త్వరలో తీసుకొచ్చే సంజీవని పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల మేర



లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు. ప్రజలకు మంచి జరుగుతుండటం ఓర్వలేకే జగన్ తన కడుపుమంటను వివిధ రూపాల్లో బయటపెడుతున్నాడని విమర్శించారు. ప్రభుత్వం-ప్రజలు-ప్రైవేటు భాగస్వామ్యంతో వైద్యకళాశాలలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టారన్నారు.

## అనర్హత వేటు నిబంధన ఏంటని జగన్ అడగడం హాస్యాస్పదం: యనమల

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)**
అనర్హత వేటు నిబంధన ఏంటని మాజీ సీఎం జగన్ అడగడం హాస్యాస్పదమని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 188, 190(4) చదివితే ఈ



అంశం అర్థమవుతుందని తెలిపారు. ఆ నిబంధనలు అర్థం చేసుకుంటే జగన్‌కు సందేహాలు రావని పేర్కొన్నారు. అవి అర్థం కాకుంటే న్యాయవాదులను అడిగి తెలుసుకోవాలని సూచించారు.
ఎమ్మెల్యేలు వరుసగా 60 రోజులు సభకు రాకపోతే అనర్హత వేటు వేయొచ్చన్నారు. అంతే కాకుండా.. తదుపరి ఎన్నికల్లోనూ పోటీ చేయవచ్చా అనేది కోర్టులో తేలాల్సి ఉందని చెప్పారు. ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి అసెంబ్లీని బహిష్కరిస్తామనడం అనర్హత పరిధిలోకే వస్తుందని వివరించారు.

## జీఎస్టీ సంస్కరణలతో ఆరోగ్య సంరక్షణకు మరింత భరోసా: మంత్రి సత్యకుమార్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 21)**
జీఎస్టీ నూతన సంస్కరణలతో ప్రజల ఆరోగ్య సంరక్షణకు మరింత భరోసా పెరిగిందని ఏపీ వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆరోగ్య బీమా ప్రీమియంపై ఇప్పటివరకు ఉన్న 18 శాతం జీఎస్టీని తొలగి%ళి%చినందున మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి అమలు చేయబోతున్న ఉచిత 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' వల్ల కూటమి ప్రభుత్వానికి ఏడాదికి సగటున రూ.750 కోట్ల వరకు ఆదా అవుతుందని చెప్పారు. జీఎస్టీ నూతన సంస్కరణల కారణంగా క్యాన్సర్, అరుదైన ఇతర వ్యాధుల (33 రకాల) మందులు, సర్జరీలకు సంబంధించిన పరికరాల ధరలు కూడా తగ్గుతాయన్నారు. వ్యాక్సిన్లు, హెచ్ఐవీ, హెపటైటిస్, టీబీ డయాగ్నోస్టిక్ కిట్ల రేట్లు కూడా తగ్గాయని తెలిపారు. దీంతో ప్రజలకు ఆర్థికంగా ఉపశమనం కలగనుందని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ నూతన జీఎస్టీ -మిగతా 2లో

## భారత్-పాక్ యుద్ధం ఆపింది నేనే.. నాకు నోబెల్ ఇవ్వాలి: ట్రంప్



**భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానన్న ట్రంప్**
**వాణిజ్యం నిలిపివేస్తానని హెచ్చరించడంతోనే వారు ఆగిపోయారని వ్యాఖ్య**
**ఈ ఘనతకు తనకు నోబెల్ శాంతి బహుమతి రావాలని డిమాండ్**

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 21)**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, ఈ ఘనతకు గానూ తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ఆయన అన్నారు. వాణిజ్యాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించి ఈ సంక్షోభానికి తెరదించినట్లు -మిగతా 2లో

# పేదలకు ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు నాయుడు

**అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి వరం**

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**36 మంది లబ్ధిదారులకు రూ.20.57 లక్షల చెక్కుల పంపిణీ**





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 21)**

పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడానికి ముఖ్యమంత్రి సహాయనిధి నిజమైన వరంగా మారిందని తెలిపారు. ఆదివారం ఉదయం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.20.57 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు గొప్ప వరమని ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులకు కూడా చికిత్స పొందే అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోంది. ప్రజల ఆరోగ్య భద్రతే మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ఆ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పని చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాలకొండలో మార్పుల పై స్పందించిన బీజేపీ నాయకులు ఉన్నం భాస్కరరావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 21)**

వలేటివారిపాలెం మండలంలో ప్రసిద్ధిగాంచిన క్షేత్రం మాలకొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ఇటీవల చేపట్టిన మార్పుల పై కందుకూరు నియోజకవర్గ బిజెపి ముఖ్య నాయకులు ఉన్నం భాస్కర రావు స్పందించారు. ప్రసిద్ధ క్షేత్రంగా పేరొందుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామివారి ప్రత్యేక దర్శనం పేరుతో రూ.100 టికెట్ పై అంతరాలయ దర్శనం ఉండేది. కానీ ఆ టికెట్ ఇపుడు ఏకంగా రూ.500కు పెంచారు. అంతే కాకుండా వంద రూపాయల టికెట్ పై శీఘ్ర దర్శనం ఏర్పాటు చేశారు. అలాగే గర్భగుడి ముందు కొబ్బరికాయలు కొట్టే సంప్రదాయాన్ని గుడి వెలుపులకి మార్చారు. ఈ మార్పుల పై స్పందించిన ఆయన ఆదివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రల నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి మాలకొండ వస్తుంటారన్నారు. పేద, బడుగు బలహీనవర్గాలు ఎక్కువగా ఉన్నటువంటి ఈ కందుకూరు నియోజకవర్గం లోని మాలకొండ క్షేత్రంలో స్వామివారి దర్శనం దగ్గరగా చూపించాలి తప్ప టిక్కెట్ల పేరుతో ఆర్థికంగా ముడిపెట్టి సాధారణ ప్రజలను స్వామి వారి దర్శనానికి దూరం చేయెుద్దన్నారు. భక్తులు, ప్రజల అభిప్రాయాలను సేకరించి ఇలాంటి ఆకస్మిక మార్పుల పై అధికారులు స్పందించి ఈ మార్పులను ఉపసంహరించుకోవాలని కోరారు. లేదంటే ఈ విషయం పై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి, అలాగే కేంద్ర స్థాయిలో ప్రధాన మంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్తానని స్పష్టం చేశారు.

**మొదటి పేజీ తరువాయి**

# నేటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుంది

నూతన మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనం కలుగుతుందని మోదీ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు సామాన్యులు, రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), మధ్యతరగతి కుటుంబాలు, మహిళలు, యువతకు ప్రత్యక్షంగా మేలు చేస్తాయని ఆయన వివరించారు. 'జీఎస్టీ 2.0'గా పిలుస్తున్న ఈ కొత్త విధానంలో పన్నుల నిర్మాణాన్ని సరళీకరించారు. దీని ప్రకారం 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. కేవలం అత్యంత విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై మాత్రమే అదనంగా 40 శాతం పన్ను విధిస్తారు. సెప్టెంబర్ 4న ప్రభుత్వం ప్రకటించిన ఈ రేట్ల తగ్గింపు, 2017 జులైలో జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత జరిగిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా నిలుస్తోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ ఏకాభిప్రాయంతో 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ సంస్కరణలకు ఆమోదముద్ర పడింది. ఈ నిర్ణయం కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉన్న సహకార స్ఫూర్తికి నిదర్శనమని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. కొత్త పన్నుల విధానం వల్ల వస్తువులు చౌకగా మారడంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని, అంతిమంగా భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఆర్టీటీ సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందేలా చర్యలు: మంత్రి లోకేశ్

ప్రభుత్వాన్ని ఇప్పటికే సంప్రదించామని... ఆర్డీటీ సేవలు కొనసాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. తెలుగు ప్రజలతో ఆత్మీయ, మానవతా సేవా బంధం పెనవేసుకున్న ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని పిలుపునిచ్చారు.

# పొరుగు దేశాలు కలిసి ఉండాలట.. పాక్ ప్రధాని సూక్తులు

నెలకొల్పేందుకు భారత్ ప్రయత్నాలు చేయాలని పేర్కొనడం గమనార్హం."భారత్- పాకిస్థాన్ పొరుగు దేశాలు. కలిసి ఉండటం నేర్చుకోవాలి. అయితే, కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించనంత వరకు సంబంధాలు సాధారణ స్థితికి చేరుకోలేవు. కశ్మీరీ ప్రజల త్యాగాలను వృథా కానివ్వం. భారత్ సహకారం అందించే బదులు.. పోరాట ధోరణిని అవలంబిస్తోంది. పహల్గాం ఘటనపై దర్యాప్తు చేయడానికి ఒక అంతర్జాతీయ కమిటీని ఏర్పాటు చేయాలని కోరాం. శాంతియుతంగా జీవించాలా? లేదా పోరాటం కొనసాగించాలా అనేది మన చేతుల్లోనే ఉంది" అని షరీఫ్‌నోరుపారేసుకున్నారు.

హెచ్1బీపై గందరగోళ ప్రకటనలు.. పండుగ, పెళ్లి ప్రయాణాలు రద్దు

"భారత్‌తో నాలుగు యుద్ధాలు చేశాం. దీనికి బిలియన్ల డాలర్లు ఖర్చయ్యాయి. ఆ నిధులను పాక్ ప్రజల అభివృద్ధికి ఉపయోగించాల్సింది" అని వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాన్ని ప్రస్తావిస్తూ.. గాజాలో 65 వేల మందికిపైగా ప్రజలు ప్రాణత్యాగం చేశారన్నారు. ఇజ్రాయెల్ దురాగతాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఇదిలా ఉండగా.. ఉగ్రవాదంపై చర్యలు తీసుకునేవరకు పాకిస్థాన్‌తో చర్చల ప్రసక్తే లేదని భారత్ పలు సందర్భాల్లో స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# నారావారిపల్లె ప్రాజెక్టుకు 'స్కోచ్ గోల్డెన్ అవార్డు'.. సీఎం చంద్రబాబు స్పందన

అందించగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. 10.49 కోట్లు సమకూర్చింది. దీని ద్వారా ఏర్పాటు చేసిన 3,396 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ల వల్ల ఏటా 4.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. దీని విలువ సుమారు రూ. 3.79 కోట్లు. ఈ ప్రాజెక్టు ద్వారా 1.92 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గుతాయని అంచనా.కాగా, చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లె, రంగంపేట, రామిరెడ్డిపల్లి గ్రామాలను కలిపి సమగ్రంగా అభివృద్ధి చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ ఏడాది జనవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ 'స్వర్ణ నారావారిపల్లె విజన్'ను ప్రారంభించిన విషయం తెలిసిందే.

# జీఎస్టీ సంస్కరణలతో ఆరోగ్య సంరక్షణకు మరింత భరోసా: మంత్రి సత్యకుమార్

సంస్కరణలను స్వాగతిస్తూ శాసనసభలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ చేసిన ప్రసంగాలు, ఏకగ్రీవ తీర్మానానికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల శ్లాబులను తగ్గించాలనే నిర్ణయం సాహసోపేతమైందని ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఊరట కలిగిస్తుందన్నారు. చిరు వ్యాపారులకు పన్నుల భారం లేకుండా వారి ఆర్థిక ప్రగతికి ఊతమిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం అభినందనీయమని చెప్పారు.

# భారత్-పాక్ యుద్ధం ఆపింది నేనే.. నాకు నోబెల్ ఇవ్వాలి: ట్రంప్

ఆయన పేర్కొన్నారు. శనివారం జరిగిన అమెరికన్ కార్నర్‌స్టోన్ ఇన్‌స్టిట్యూట్ ఫౌండర్స్ డిన్నర్‌లో ట్రంప్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తన హయాంలో ప్రపంచ వేదికపై అమెరికాకు ఎన్నడూ లేనంత గౌరవం లభించిందని ట్రంప్ తెలిపారు. "మేం శాంతి ఒప్పందాలు కుదురుస్తున్నాం, యుద్ధాలను ఆపుతున్నాం. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని మేమే ఆపాం" అని ఆయన స్పష్టం చేశారు. దీన్ని ఎలా సాధించారో వివరిస్తూ, "వాణిజ్యంతోనే దీన్ని ఆపాను. ఇరు దేశాల నేతలంటే నాకు గౌరవం ఉంది. కానీ, 'మీరు యుద్ధానికి దిగితే మేం ఎలాంటి వాణిజ్యం చేయబోం' అని నేను వారికి స్పష్టం చేశాను. వారి వద్ద అణ్వాయుధాలు ఉన్నాయి. దాంతో వారు యుద్ధం ఆపేశారు" అని ట్రంప్ వివరించారు.

కేవలం భారత్-పాకిస్థాన్ మధ్యే కాకుండా, థాయ్‌లాండ్-కంబోడియా, ఆర్మేనియా-అజర్‌బైజాన్, సెర్బియా-కొసోవో సహా మొత్తం ఏడు యుద్ధాలను తాను ఆపినట్లు ట్రంప్ పేర్కొన్నారు. తాను ఆపిన వాటిలో 60 శాతం వాణిజ్య సంబంధాల ద్వారానే సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపితే నోబెల్ బహుమతి వస్తుందని కొందరు తనతో అన్నారని చెబుతూ, "మరి నేను ఆపిన ఈ ఏడు యుద్ధాల సంగతేంటి? నాకు ప్రతిదానికీ ఒక నోబెల్ బహుమతి రావాలి కదా?" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో తనకు మంచి సంబంధాలున్నాయని, అందుకే రష్యా-ఉక్రెయిన్ వివాదాన్ని పరిష్కరించడం సులభమని తాను భావించానని, ఏదో ఒక విధంగా దాన్ని కూడా పరిష్కరించి తీరతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా గురజాడ, బోయి భీమన్నల జయంతి సభ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

ఒంగోలులోని స్థానిక మంగమూరు రోడ్డులోని శివాజీ నగర్ 2వ వీధిలో ఉన్న "రాజ్యలక్ష్మి నిలయం"నందు గల సమావేశ మందిరంలో కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు మహాకవులు గురజాడ అప్పారావు 163వ జయంతి మరియు బోయి భీమన్నల 114 జయంతి కార్యక్రమం జరిగింది. ముందుగా గురజాడ, భీమన్నల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు డాక్టర్ నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ జాతీయ భావాలను గుండె నిండా నింపుకున్న నవ్యమార్గ నిర్దేశికులు, సాంఘిక దురాచారాలను దునుమాడుతూ,కులవ్యవస్థను చీల్చి చెండాడుతూ మానవతా వాదానికి పెద్దపీట వేసిన దార్శనికులు గురజాడ, బోయి భీమన్నలని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ ప్రసంగిస్తూ కాలంతోపాటు కదులుతూ జీవితాన్ని, సమాజాన్ని నిశితంగా పరిశీలిస్తూ, భాషలోను, భావంలోను విప్లవాన్ని తమ రచనల్లో ప్రతిపాదించిన గొప్ప సంఘసంస్కర్తలు , ఆధునిక సాహిత్య భాస్కరులు గురజాడ, బోయి భీమన్నలని కొనియాడారు.నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ మాట్లాడుతూ ఆధునిక సాహిత్య రంగంలో వివిధ ప్రక్రియల్లో రచనలు చేసి స్త్రీల పక్షాన నిలిచి, దేశభక్తిని రగులుగొల్పిన వ్యక్తి ఒకరైతే ప్రజా ప్రస్థానం చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి ఇంకొకరిని , అందుకే తెలుగు జాతి ఉన్నంత కాలం మనం గుర్తుంచుకోవాల్సిన వారు గురజాడ, భీమన్న లని పేర్కొన్నారు. ముత్యాల సరాల సృష్టికర్త ,క్రొత్త జాడల వెలుగు జాడ గురజాడ అని శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు తెలిపారు . సంస్థ ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి, జంగం రాజశేఖర్లు ప్రసంగిస్తూ తెలుగు నేలను పునీతం చేయటానికి పుట్టిన మహనీయులు గురజాడ, బోయి భీమన్నలని పేర్కొంటూ సమాజంలో పాతుకుపోయిన మూఢ విశ్వాసాలను తొలగించుటకు ,వర్ణవ్యవస్థను రూపుమాపేందుకు తమవంతు కృషి చేశారని తెలిపారు. యం సూర్య కుమారి మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించే విధంగా ఎన్నటికీ మర్చిపోలేని రీతిలో సాహిత్య సృజన చేసిన రథసారథులు వారని తెలిపారు. కార్యక్రమంలో యు.వి.రత్నం, కేయస్వీ ప్రసాద్, గుంటూరు సత్యనారాయణ, బీరం అరుణ, నాళం నరసమ్మ తదితరులు పాల్గొని ప్రసంగించి వారి ఇరువురికి ఘనంగా నివాళులర్పించారు.

# బీచ్ ఫెస్టివల్‌కు ప్రచార ప్రణాళికల తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 21)**

బీచ్ ఫెస్టివల్ కు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చే విధంగా ప్రచార ప్రణాళికల తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పర్యాటకశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని మినీ వీక్షణా సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు సూర్యలంకలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి సామాజిక మాధ్యమాలలో, ఇతర ప్రచార విధానాల గురించి పర్యాటకశాఖ అధికారులను ఆరా తీశారు. బాపట్ల జిల్లాలోని కాజు ప్రాసెసింగ్, ఆక్వా ప్రాక్సింగ్, చీరాల చేనేత వస్త్రా తయారీ గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా, వారిని ఆకర్షితులు చేసే విధంగా సామాజిక మాధ్యమాలైనటువంటి ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, యూట్యూబ్ ల ద్వారా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. సూర్యలంక బీచ్ అందాలను, బీచ్ ఫెస్టివల్ లో నిర్వహించే కార్యక్రమాల గురించి ప్రజలకు తెలిసే విధంగా వీడియోల చిత్రీకరణలో స్పష్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో నిడివి ఒక నిమిషం కంటే తక్కువ ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో అప్లోడ్ చేసే వీడియోలను అందరూ సులువుగా చూసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సూర్యలంక బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి విజయవాడ,విశాఖపట్నం,తిరుపతి, హైదరాబాద్ వంటి పట్టణాలలో, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి పట్టణంలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లో, బస్సులపై, ఆటోల పై, రైళ్లపై బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి ప్రచార స్టిక్కర్లను అతికించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. కరపత్రాలను ముద్రించాలన్నారు. స్థానిక మీడియా ద్వారా, సినిమా థియేటర్లలో, రేడియో మిర్చి ల ద్వారా సూర్యలంక బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి ప్రచారం చేయాలన్నారు. ప్రచారాలన్నీ ప్రజలను ఆకట్టుకుని బీచ్ ఫెస్టివల్ కు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పర్యాటకశాఖ అధికారులకు తెలిపారు. బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి సూర్యలంకలో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ టూరిజం శాఖ సాంకేతిక అధికారులను ఆరా తీశారు. డయాస్ ఏర్పాట్లు, ప్రముఖుల కొరకు సీట్ల ఏర్పాటు, కార్యక్రమాల వీక్షణకు వచ్చే వారి కొరకు సీట్ల అమరిక, స్టాల్స్ ఏర్పాట్లు, హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు, ముఖ్యమంత్రి మరియు ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులకు వేరువేరుగా గ్రీన్ రూమ్, మీడియా పాయింట్లకు రూమ్ ఏర్పాట్లు పై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రముఖులకు, అధికారులకు, మీడియా వారికి వేరువేరుగా పాసులు అందజేయాలన్నారు. హరిత రిసార్ట్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ హరిత రిసార్ట్ మేనేజర్ కు పలు సూచనలు చేశారు. హరిత రిసార్ట్ లో ఉన్నటువంటి రూములను బీచ్ ఫెస్టివల్స్ ముగిసే వరకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ సీఎం సి ఓ పద్మారాణి, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎస్.ఈ ఈశ్వరయ్య,డిఈలు, ఏఈలు, ఏపీ టూరిజం అథారిటీ బృందం, తదితరులు పాల్గొన్నారు.




## ప్రతిపక్ష హోదా అనేది చాక్లెటో బిస్కెటో కాదు

ప్రతిపక్ష హోదా ప్రజలు ఇచ్చేది

జగన్ పై రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఫైర్

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మార్కాపురం మెడికల్ కాలేజీ పై వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 21)**

మార్కాపురం మెడికల్ కాలేజీ పై వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఉదయం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ని సందర్శించి ప్రజలకు అంకెలతో సహా నిజా నిజాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, తెలుగుదేశం కార్యకర్తలు, జనసేన, బిజెపి కార్యకర్తలు గవర్నమెంట్ కాలేజీ బిల్డింగ్స్ సందర్శించి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల హయాంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలకు శాంక్షన్ ఇచ్చారని, ఈ కాలేజీల నిర్మాణానికి రూ.8450 కోట్లు అవసరమవుతాయని అప్పుడు అంచనా వేశారని, దానిలో కేంద్ర ప్రభుత్వ వాటా 60%, రాష్ట్ర ప్రభుత్వ వాటా 40%తో కాలేజీల నిర్మాణం గత ప్రభుత్వం పూర్తి చేయాల్సి ఉంది. కానీ రాష్ట్రంలో మొత్తంగా 16% పనులు మాత్రమే చేశారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మార్కాపురం మెడికల్ కాలేజీలో 14 లక్షలు 85 వేల అడుగుల నిర్మాణం చేపట్టవలసి ఉన్నదని, కానీ కేవలం 3 లక్షల 60 వేల చదరపు అడుగులు మాత్రమే పూర్తి చేశారని, ఇప్పుడు వైసిపి నాయకులు మెడికల్ కాలేజీ పూర్తి చేసామని, మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించాలని అంటున్నారన్నారు. ఇప్పటికీ ఈ మెడికల్ కాలేజీలో 20% బాయ్స్ హాస్టల్ పనులు మాత్రమే పూర్తి చేశారని, 80% గర్ల్స్ హాస్టల్ పనులు మాత్రమే పూర్తి అయ్యాయని, మెడికల్ కాలేజీలో కీలకమైన అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ ల్యాబులు బిల్డింగులు పూర్తి కాలేదన్నారు. 2024 జూన్ నెలలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ వారు ఈ కాలేజీని సందర్శించి (తరువాయి 4లో...)



# గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం

## రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. ఆదివారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ముందుగా నాయుడుపాలెం గ్రామ ప్రవేశ మార్గంలో ఉన్న భారత రత్న బి.ఆర్.అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు వీరు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. రూ.2 కోట్లతో చేపట్టే ఎస్సీ కాలనీలోని అంతర్గత సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు మంత్రి అనిత శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడ శిలాఫలకాన్ని కూడా ఆమె ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కే.వీ. విద్యుత్తు ఉప కేంద్రాన్ని కూడా ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి క్షేత్రస్థాయిలో మౌలిక వసతుల కల్పన ఎంతో అవసరమని అన్నారు. అందుకే వీటి నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఈ ఉప కేంద్రాన్ని ఏడాదిలోనే అందుబాటులోకి తెచ్చామన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 22వ తేదీన 50 సెంట్ల విస్తీర్ణంలో ఈ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. ఈ కేంద్రం వలన తూర్పు నాయుడుపాలెం, శివాపురం, మల్లవరప్పాడు, సూరారెడ్డిపాలెం, కారుమంచి, వల్లూరు, వసపల్లిపాడు గ్రామాలలో లోవోల్టేజీ సమస్యను నివారించవచ్చు అన్నారు. (తరువాయి 4లో...)

# డబ్బు కొట్టు... ఫైల్ పట్టు....!

దబ్బులు ఇచ్చిన వారికే పనులు

అధికార పార్టీ అయినా సరే ఇదే రూల్

డబ్బులు తేలేని పక్షంలో ఎవరైనా సరే సెలవులో వెళ్ళాల్సిందే

ఇదీ పొదిలి రెవెన్యూ కార్యాలయ పరిస్థితి

(ఎపిసోడ్ - 1)




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 21)**

ఎక్కడైనా సరే అధికారంలోకి వచ్చిన పార్టీకి అధికారులు పనులు చకచకా చేసి పెడతారు. కానీ పొదిలి రెవెన్యూ కార్యాలయంలో మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా పాలన సాగుతోంది. ఏ పని కావాలన్నా ఎవరైనా సరే అధికారుల చేతులు తడపాల్సిందే...! పొదిలి రెవెన్యూ కార్యాలయంలో గత కొద్ది రోజులుగా ఈ అవినీతి కంపు రోజు రోజుకు పెరిగిపోతుంది. పైకి మాత్రం మేం అవినీతిపరులం కాదని డాంభీకాలు పలుకుతున్నా లోపల మాత్రం అధికారుల చేతులు తడపకపోతే ఫైళ్ళు వారి ముఖాన కొట్టే పరిస్థితి దాపురించింది. వాస్తవానికి ఓ ఫైలు పూర్తి కావాలంటే విఆర్ఓ, ఆర్ఐ, డిటి తదుపరి తహశీల్దార్ సంతకంతో దాదాపుగా అన్ని ఫైళ్ళు పూర్తవుతాయి. కాని ఇక్కడే స్థానికంగా ఉన్న ఓ అధికారి డబ్బంతా తమకే కావాలంటూ వినియోగదారుల నుంచి వసూలు చేసి ఓ ఇద్దరు అధికారులు మాత్రమే డబ్బులు పంచుకోవడంతో ఈ వ్యవహారం ఆలస్యంగా పట్టణంలోని టీ బంకులు, చెట్ల కింద చర్చకు దారి తీశాయి. మండలంలోని అన్నవరం, రాములవీడు గ్రామాల్లో పలువురు రైతులకు సంబంధించిన మొక్కల ఫైళ్ళకు ఒక్కో ఫైళ్ళకు మునుపెన్నడూ లేని విధంగా ఏకంగా రూ.3 వేల నుంచి రూ.7 వేల వరకు వసూలు చేయాలని సదరు విఆర్ఓను కార్యాలయంలోని ఓ ఉన్నతాధికారి హుకుం జారీ చేసినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. దీంతో చేసేది లేక సదరు విఆర్ఓ వినియోగదారులకు విషయం చెప్పడంతో కొందరు సదరు అధికారులతో మాట్లాడుకుని ఎంతో కొంత జేబులు నింపి చేయించుకోగా కొందరు మాత్రం అన్ని పత్రాలు ఉన్నా మీకెందుకు డబ్బులు ఇవ్వాలని విఆర్ఓ పై చిందులు తొక్కినట్లు సమాచారం. తనకే సంబంధం లేదని విఆర్ఓ తేల్చిచెప్పాడు. ఈ వ్యవహారంలో సదరు ఇద్దరు (తరువాయి 4లో...)


విజయదశమి శుభాకాంక్షలతో...
RK దోశ పిండి వారి బంపర్ ఆఫర్
సెప్టెంబర్ 22వ తేది నుండి అక్టోబర్ 2 వ తేది వరకు
ప్రతి కేజి దోశ పిండి మరియు ఇడ్లీ పిండి కొనుగోలు
చేసిన వారికి ఒక కూపన్ ఇవ్వబడును.
అక్టోబర్ 2 వ తేది సాయంత్రం నవరాత్రులు
ముగింపు రోజున లక్కీ డ్రా తీయబడును
బహుమతులు
మొదటి బహుమతి రూ॥2000 విలువ గల పట్టుచీర
రెండవ బహుమతి రూ॥1000 విలువ గల ఫ్యాన్సీ చీర
మూడవ బహుమతి రూ॥500 విలువగల కాటన్ చీర
7 మందికి కన్సోలేషన్ బహుమతులు కలవు.
RK దోశ పిండి
దోశ పిండి - ఇడ్లీ పిండి
పవర్ఆఫీస్ వీధి, విశ్వనాథపురం, పొదిలి - ప్రకాశం జిల్లా.
94941 77939

# బాల త్రిపుర సుందరిదేవి అమ్మవార్ల దసరా నవరాత్రుల మహోత్సవాలను జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)

ఈ నెల 22వ తేదీ సోమవారం నుండి అక్టోబర్ 2వ తేదీ గురువారం వరకు ఒంగోలు, కొత్తపట్నం రోడ్డులో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ బాల త్రిపుర సుందరిదేవి అమ్మవార్ల దసరా నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా స్వర్గీయ శ్రీ తంజావూరి కొండల రాయుడు వంశస్థులు తంజావూరి శ్రీనివాసమూర్తి, తంజావూరి బ్రదర్స్ ఆధ్వర్యంలో జరుగు కలశస్థాపన 22వ తేదీన అశ్వియుజ శుద్ధ పాడ్యమి సోమవారం సాయంత్రం 5 గంటలకు రంగారాయుడు చెరువు వద్ద మేళతాళాలతో అతి వైభవంగా కలశస్థాపన జరుగును. నగర ఉత్సవం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళార నగర ఉత్సవం 30న ఆశ్వీయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) మంగళవారం రాత్రి 10.00 గంటలకు నగర ఊరేగింపు అతి వైభవంగా జరుగును. శ్రీ బాల త్రిపుర సుందరిదేవి అమ్మవారి కళార నగర ఉత్సవం అక్టోబర్ 1న ఆశ్వీయుజ నవమి (మహర్నవమి) బుధవారం రాత్రి 10 గంటలకు నగర ఊరేగింపు అతివైభవంగా జరుగును. పై కార్యక్రమములను మేళతాళములతో, డప్పుల ధ్వనితో, నృత్యములతో, కోలాటం, కర్రసాములు మొదలగు జానపద కళా నృత్యములతో కరెంటు లైట్లు, దివిటీలతో అతి వైభవంగా ఊరేగింపు జరుగును. భక్తులందరూ పై కార్యక్రమాలలో పాల్గొని ఉత్సవం జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# హోంమంత్రిని కలిసిన జనసేన నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నివాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ మర్యాదపూర్వకంగా కలిసారు.

# సబ్‌స్టేషన్‌లో ఆదివారం ధర్నా



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 21)

కరేడు గ్రామంలో గత నెల రోజుల నుంచి పగలు రాత్రి తేడా లేకుండా గంటల తరబడి కరెంటు తీసివేయడంతో గ్రామ ప్రజలు సబ్‌స్టేషన్ నందు ఆదివారం ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ



రైతు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఉన్నతాధికారులు ప్రజల ఇబ్బందులను గమనించకుండా కుంటి సాకులు చూపిస్తూ కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించారు. మరో రైతు చిత్త సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇదేవిధంగా కరెంటు గంటల తరబడి తీసేస్తుంటే గ్రామం మొత్తం చాటింపు వేయించి కరెంట్ బిల్లులు కట్టే ప్రసక్తే లేదని తెలిపారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారులకు ఫోన్ చేస్తే తీసి సమాధానం కూడా చెప్పకపోవడం ఏమిటని ప్రశ్నించారు. దాసరి రమణయ్య మాట్లాడుతూ రాత్రిపూట అన్నం తినే టైంలో కరెంటు తీసేసి రాత్రి మొత్తం కూడా ఇవ్వకుండా ఉండటం ఏమిటి అని ప్రశ్నించారు. ఇకనుండి ఇదేవిధంగా ఎలక్ట్రికల్ అధికారులు తీరు మారకుండా ఉంటే సబ్ స్టేషన్ ముట్టడించే కార్యక్రమం నిర్వహిస్తామని రైతులు పెద్ద ఎత్తున హెచ్చరించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మార్కాపురం మెడికల్ కాలేజీ పై వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి








వ్యంగ్యంగా నవ్వి ఏమున్నాయని ఇక్కడ తరగతులు ప్రారంభించాలని అన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు పూర్తి చేయడానికి రూ.8450 కోట్లు రూపాయలగా అంచనా వేశారని గత ప్రభుత్వ హయాంలో మీరు ఖర్చు పెట్టింది కేవలం రూ.1350 కోట్ల రూపాయలు మాత్రమేనన్నారు. కానీ ఈ 17 మెడికల్ కాలేజీల పై రూ.13 వేల కోట్ల రూపాయలు రుణంగా పొందారని ఆ డబ్బులు ఎక్కడికి పోయాయో వైసిపి నాయకులు చెప్పాలని నిలదీశారు. మార్కాపురం మెడికల్ కాలేజీ పూర్తికి ఇంకా రూ.350 కోట్ల రూపాయలు పైగా డబ్బులు కావాలని, గత పాలకులు ఖజానాను గంప గుత్తుగా ఖాళీ చేసి పోయారన్నారు. అందుకే ప్రైవేటు భాగస్వామ్యంతో త్వరలోనే టెండర్లు పిలిచి ఒక సంవత్సర కాలంలో మెడికల్ కాలేజీలో తరగతులు కూడా ప్రారంభిస్తామన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని గత పాలకులు శిలాఫలకాలు వేసి పోయారని, నిజంగా సిగ్గు ఉంటే ఈ వైసిపి నాయకులు గత పాలకుడిని ఎక్కడ ప్రాజెక్టు పూర్తయిందో నిలదీయాలని సవాల్ చేసారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు 2014 ముందు వరకు 39.14% పూర్తి చేశారని, 2014 -19 మధ్యకాలంలో 16.16 % పనులు జరిగాయని, 2019-24 మధ్యకాలంలో వైసిపి పాలనలో కేవలం 2.06% పనులు మాత్రమే చేశారని, 2024- 25 మధ్య ఒకే ఒక్క సంవత్సరం తెలుగుదేశం



పాలనలో 5.31% పనులు పూర్తయ్యాయని అన్నారు. తనకు మూడే లక్ష్యాలు ఉన్నాయని ఒకటి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి పశ్చిమ ప్రాంత రైతుల కళ్ళలో ఆనందం చూడడం, మార్కాపురం జిల్లా సాధించడం, ఈ మెడికల్ కాలేజీని ఒక సంవత్సర కాలంలో పూర్తి చేసి ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడటం ఈ మూడు పూర్తయితే తెలుగుదేశం పార్టీని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఈ మూడింటిని సాధిస్తానని ధీమా వ్యక్తం చేసారు. మొదటగా శాసనసభ్యుల వారు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో రాయవరం వద్దనున్న గురుకుల పాఠశాల నుండి మెడికల్ కాలేజీ



వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు కందుల రామిరెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పి వి కృష్ణారావు, మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, మండల కన్వీనర్ కాకర్ల శ్రీను యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, రాష్ట్ర నాయకులు మస్తానయ్య, కౌన్సిలర్ మల్లికార్జున, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయరెడ్డి, మాజీ మండల కన్వీనర్ మౌలాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు ముప్వ కాటం రాజు, పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, శివాలయం కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం




ప్రజలపై అదనపు భారం పడకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు మంత్రి రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, ఇతర ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం మర్లపాడు గ్రామంలో నందమూరి తారక రామారావు, దామచర్ల ఆంజనేయులు, పరిటాల రవీంద్ర విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.









# ప్రతిపక్ష హోదా అనేది చాక్లెటో బిస్కెటో కాదు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)

ప్రతిపక్ష హోదా అనేది చాక్లెట్, బిస్కెట్ కాదని, మారం చేయగానే చేతులో పెట్టటానికి అని జగన్ పై రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సెటైర్ వేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు హోం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం ఒంగోలు విచ్చేశారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా ఇస్తేనే తాను అసెంబ్లీకి వస్తానని జగన్ చిన్న పిల్లాడిలా మారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా అనేది అసెంబ్లీ స్పీకర్, మేము ఇచ్చేది కాదన్నారు. ప్రజలు ఇచ్చేది అన్నారు. తగిన స్థానాలు సాధిస్తేనే ప్రతిపక్ష హోదా వస్తుందన్నారు. అసెంబ్లీలో జగన్ మాట్లాడినందుకు ఎక్కువ సమయం కావాలని, ప్రతిపక్ష హోదా అయితేనే అది దక్కుతుందని జగన్ పేర్కొనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ను వైసిపి నేతలు ఎన్ని అవమానాలు చేసిన తాను ఒక్కడే అసెంబ్లీ నుండి వాక్ అవుట్ అయ్యారే తప్ప, మిగిలిన తమ పార్టీ ఎమ్మెల్యేలు అందరిని అసెంబ్లీలోని ఉంచారని గుర్తు చేశారు. ప్రమాణ స్వీకార సమయంలో జగన్కు ప్రధాన ప్రతిపక్ష అధ్యక్షుడు హోదా ఇచ్చారన్నారు. ఇప్పుడు కూడా అతనికి అదే హోదా దక్కుతుందని, పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ అసెంబ్లీకి హాజరు కావలసి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, ఎం ఎం కొండయ్య పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రులకు ఎమ్మెల్యే కందులకు ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 21)

దక్షిణ కాశీగా పేరొందిన పొదిలి శ్రీ నిర్మమహేశ్వర స్వామి వారి ఆలయంలో తొలి సారిగా కూటమి ప్రభుత్వంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వసంత లక్ష్మి, కుమారుడు యువ నాయకుడు విగ్నేష్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆశీస్సులతో ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు అట్టహాసంగా దేవి శరన్నవరాత్రులు శివాలయం ఈఓ నారాయణరెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్యల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో నవరాత్రుల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఎన్నో కమిటీలు ఎన్ని కార్యక్రమాలను నిర్వహించినా ఎన్నడూ లేని విధంగా తొలి సారిగా శివాలయంలో నవరాత్రులు నిర్వహించేందుకు ఎమ్మెల్యే కందుల ఆదేశాలతో చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, కమిటీ సభ్యుల సహకారంతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ చైర్మన్‌గా ఎన్నికైన నాడే తొలి సారిగా తెప్పోత్సవం నిర్వహించి ప్రజలు, ప్రజాప్రతినిధులు మన్ననలు అందుకున్నారు. నవరాత్రులు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో ఏదో ఒక రోజు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వసంత లక్ష్మిలు హాజరుకానున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి శివలాయం కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మార్కాపురం ఎఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, పొదిలి నగరపంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున, చిన్నారికట్ల పిఏసిఎస్ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, పొదిలి గ్రామ పంచాయతీ మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు కొట్టు... ఫైల్ పట్టు....!

అధికారులు కేవలం డబ్బు చెల్లించిన ఫైళ్ళను మాత్రమే చేసి మిగిలిన ఫైళ్ళ పై సంతకాలు చేయలేదని ఆయా గ్రామాల రైతులు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా మరో విఆర్ఓ ఓ ఫైలు చేయించేందుకు రూ.30 వేలు మాట్లాడాడు. చివరకు ఆ విఆర్ఓకు మాత్రం గుండు సున్నా డబ్బులు దక్కాయి.... దీంతో సదరు డబ్బులు ఇచ్చిన వారు ఈ విషయాన్ని బాహాటంగా కార్యాలయంలో నగదు ఉన్నతాధికారి తన కింది స్థాయి మరో అధికారికి ఇవ్వమని చెప్పడంతో ఆ నగదు మొత్తాన్ని సదరు అధికారికి అప్పగించామని వినియోగదారుడు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

ఇలా ఏ ఫైలు చూసినా వచ్చిన నగుదు మొత్తాన్ని కార్యాలయంలో ఓ ఇద్దరు అధికారులు మాత్రమే జేబులో వేసుకుంటున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. పొదిలి రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై టీకొట్లు, చెట్ల కింద జోరుగా ప్రచారం సాగుతున్నా తహశీల్దార్‌కు తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కల్గించకమానదు. ఈ విషయాలన్ని తెలిసి మౌనంగా ఉన్నారా లేక మనకెందుకులే కదిలిస్తే అన్ని డొంకలు బయటకపడతాయని మౌనంగా ఉన్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ మధ్య కాలంలో వరుసగా పొదిలిలో జరిగిన ఫైళ్ళ పై ఈ పాటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సైతం చర్చ సాగుతోంది. పొదిలి రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి వ్యవహారాల పై అటు జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నూతన కలెక్టర్ పి రాజాబాబు ఇలాంటి అధికారుల పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి....!

(పొదిలి రెవెన్యూ అధికారులు అవనీతి భాగోతం పై మరో కథనం త్వరలో....)

# ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిపించాలి



ప్రతి జిల్లాకు ఇద్దరు ఎస్సీ, ఎస్టీ, డీఎస్పీలను నియమించాలి
ఎస్సీ, ఎస్టీ కేసుల్లో 41 ఏ నోటీసులు రద్దు చేసి
ముద్దాయిలను అరెస్టు చేయాలి
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి హెూం శాఖకు సిఫారసు చేసి
ఐదు నెలలైనా యాక్షన్ ఉండదా ?
పోక్సో టీచర్‌ను అరెస్టు చేయాలి
హెూం మినిస్టర్ అనితను డిమాండ్ చేసిన దళిత నేత నీలం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిపించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు హెూం మినిస్టర్ వంగలపూడి అనితను డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలు లోని జిల్లా టీడీపీ కార్యాలయానికి వచ్చిన మంత్రి అనితతో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, పోక్సో యాక్టు కేసుల గురించి మాట్లాడారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా 2021 ఫిబ్రవరి 4 న ఎస్సీ ఎస్టీ స్టేట్ లెవెల్ విజిలెన్స్ మానిటరింగ్ మీటింగ్ జరిగిందన్నారు. 2021 తరువాత ఇంత వరకూ స్టేట్ మీటింగ్ జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్నా, స్టేట్ లెవెల్ మీటింగ్ జరగలేదని నాగేంద్ర హెూం మంత్రి అనితకు గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో నిందితులకు 41 ఏ నోటీసు (స్టేషన్ బెయిల్) ఇవ్వకుండా ఆదేశాలు జారీ చేయాలన్నారు. 41 ఏ నోటీసు అంటే, ఆర్నేశ్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ గృహ హింస కేసుకు సంబంధించింది అన్నారు. 7 సంవత్సరాల కంటే తక్కువ శిక్ష పడే కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు, 7 సంవత్సరాల కంటే తక్కువ శిక్షలు పడే కేసుల్లో నిందితులకు పోలీసులు ఇచ్చే స్టేషన్ బెయిలే 41 ఏ నోటీసన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పార్లమెంటు ఆమోదించిన చట్టమని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు 41 ఏ నోటీసు (స్టేషన్ బెయిల్) నోటీసు పార్లమెంటు ఆమోదించిన ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌కి వర్తించదన్నారు. ఎస్సీ ,ఎస్టీ కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని ఒకవైపు సుప్రీమ్ కోర్టు చెప్తుంటే, పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వటం పార్లమెంటు చేసిన చట్టానికి, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకి విరుద్ధం అన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో పోలీసులు 41ఏ నోటీసు (స్టేషన్ బెయిల్) ఇవ్వకుండా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసుల ఇన్వెస్టిగేషన్ సెక్షన్ ను పునరుద్ధరించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలోనూ ఎస్సీ, ఎస్టీ కేసుల్ని విచారించేందుకు ఇద్దరు డిఎస్పీ లను నియమించాలన్నారు. ఒక డిఎస్పి ఉన్నారు కదా అని మంత్రి సమాధానం ఇవ్వగా, ప్రత్యేకించి ఎస్సీ ,ఎస్టీ డిఎస్పీలు లేరని నాగేంద్ర బదులు ఇచ్చారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి హెూం శాఖకు ఇద్దరు డిఎస్పీ ల నియామకం గురించి లేఖ రాసి ఐదు నెలలైనా స్పందన లేదన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల ఇన్వెస్టిగేషన్ సెల్ జిల్లా కేంద్రంలో ఉండటంవల్ల, జిల్లాలోని రాజకీయ జోక్యం ఎస్సీ ఎస్టీ డీఎస్పీలపై పెద్దగా ఉండదన్నారు. ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ కేసులని స్థానిక డిఎస్పి లకే అప్పగిస్తున్నారన్నారు. బాధితులపై కౌంటర్ కేసులు కూడా పెడుతున్నారు. మేళం శాంతివర్ధన్ (ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్), కట్టా ఆదినారాయణ (టంగుటూరు పోలీస్ స్టేషన్), గోగులమూడి నాగేంద్రం (బాపట్ల జిల్లా బల్లికురవ పోలీస్ స్టేషన్) ఎస్సీ ఎస్టీ కేసుల్లో కౌంటర్ కేసులు పెట్టారని నాగేంద్ర మంత్రి దృష్టికి తెలిపారు. మహిళా పోలీస్ స్టేషన్‌కు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు డిఎస్పీలు ఉంటున్నారని, ఎస్సీ ఎస్టీ ఆక్ట్ కేసుల విచారణకు డీఎస్పీ కార్యాలయాలు పెట్టాలన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు ఇచ్చే రిలీఫ్ సిఫారసులో డీఎస్పీలు వివక్ష పాటిస్తున్నారన్నారు. ఎఫ్ఐఆర్లో పేరున్న వారందరూ బాధితులే అని, అయితే పోలీసులు ఫిర్యాదుదారుడికి మాత్రమే రిలీఫ్ రికమెండ్ చేస్తున్నారన్నారు. ఫాల్స్ గా రిఫర్ చేయబడిన కేసుల్లో కూడా రిలీఫ్ ఇవ్వాలని సాంఘీక సంక్షేమ శాఖ జారీ చేసిన లెటర్ ఆర్ సి నెంబర్. జీ1/1716/2012 తేదీ 18/09/2020 మేరకు రిలీఫ్ ఇచ్చేలా నూతన ఆదేశాలు జారీ చేయాలన్నారు. సింగరాయకొండ పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నెంబర్ 174/25 పోక్సో కేసులో నిందితుడైన కామ గురువు హజరత్తయ్యను అరెస్టు చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఎస్సై మహేంద్ర పోక్సో కేసు విచారణ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రవర్తించాడన్నారు. ఎస్ఐ మహేంద్ 9 తప్పులు చేశాడన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పిల్లలే అధికంగా చదువుతున్నారని, కీచక టీచర్ల బారి నుంచి విద్యార్థినులకు రక్షణ కల్పించాలన్నారు. స్పందించిన మంత్రి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. హెూం మంత్రి వంగలపూడి అనితను కలసిన వారిలో బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోటికలపూడి జయరాం, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి, పిల్లి మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

# పోక్సో కేసును ఫాల్సు చేస్తున్న ఎస్ఐ మహేంద్రపై మంత్రి స్వామికి దళిత నేత నీలం ఫిర్యాదు

ఎస్ఐ మీ కులపోడే కదా అన్న మంత్రి స్వామి
నేరానికి కులమేముందని కౌంటర్ ఇచ్చిన దళిత నేత నీలం నాగేంద్ర



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

ఈ సంభాషణ ఎక్కడో కాదు, సాక్షాత్తూ, హెూమ్ మంత్రి వంగలపూడి అనిత ఒంగోలు పర్యటనలో జిల్లా టీడీపీ ఆఫీసులో జరిగింది. ఆదివారం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని నాగేంద్ర టిడిపి ఆఫీసులో కలిశారు. సింగరాయకొండ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 174/25, పోక్సో కేసులో వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్తయ్యను అరెస్టు చేయించాలన్నారు. ఎస్సై మహేంద్ర కేసు ఫాల్స్ చెయ్యాలని చూస్తున్నారని చెప్పారు. పోక్సో కేసు నీరుగార్చేందుకు ఎస్సై మహేంద్ర చేసిన తప్పులను నాగేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి ఎస్ఐ మహేంద్ర మీ కులపోడే కదా అని అనడంతో అక్కడున్నవారు అయోమయానికి గురయ్యారు. నేరానికి కులమేముంది అని నాగేంద్ర వెంటనే కౌంటర్ ఇచ్చారు. ఒక విద్యార్థినిని ఒక టీచర్ వేధించాడని కంప్లైంట్ పెడితే, ముగ్గురు టీచర్లు ఐదుగురు విద్యార్థినులను లైంగికంగా వేధించారని నిర్ధారణ అయిందన్నారు. కొత్తగా మరో టీచర్ ట్యాబుల్లో అశ్లీల చిత్రాలు చూపించారన్నారు. నలుగురు టీచర్లు విద్యార్థుల్ని వేధిస్తే, ఎస్సై న్యాయాన్ని వేధిస్తున్నాడని నాగేంద్ర చెప్పారు. పరిస్థితి అదుపు తప్పిందని, పాకల హై స్కూల్లో నలుగురు టీచర్లు విద్యార్థుల్ని లైంగికంగా వేధించారని, ఇద్దరు టీచర్లు లైంగిక విచక్షణ కోల్పోయారన్నారు. అశ్లీల చిత్రాలు చూపించిన టీచరుపై విచారణకు వెళ్ళిన ఎంఈఓ తో విద్యార్థులే స్వయంగా మరో ఇద్దరు టీచర్లు స్టాఫ్ రూమ్ లో చేసిన నిర్వాకం గురించి చెప్పారని నాగేంద్ర మంత్రి స్వామి దృష్టికి తీసుకువచ్చారు. లైంగిక వేధింపులకు పాల్పడ్డ ముగ్గురు టీచర్లకు, అనైతిక చేష్టలకు పాల్పడ్డ మరో ముగ్గురు టీచర్లకు విద్యార్థుల్లో గౌరవం పోయిందన్నారు. కేసు మాఫీ చేస్తే పరిస్థితి చక్కబడదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటేనే, విద్యార్థినులకు భద్రత ఉంటుందని నాగేంద్ర డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరు జోక్యం చేసుకొని కామ గురువును సస్పెండ్ చేయిస్తే, ఎస్సై, పోలీస్ అధికారులు కేసు ఫాల్స్ చేయడానికి కృషి చేయడం కరెక్ట్ కాదన్నారు. స్పందించిన మంత్రి స్వామి మాట్లాడుతూ, కేసు అయిపోలేదు కదా, విచారణ జరుగుతుందన్నారు. మంత్రి స్వామిని కలిసిన వారిలో బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోటికలపూడి జయరాం, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, పిల్లి మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

# కార్మికులకు పని గంటల పెంపు దారుణం

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 21)**



మన రాష్ట్రంలో కార్మికులకు 8 నుండి 13 గంటలకు పని గంటలు పెంచుతూ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తీర్మానం కార్మికులకు ద్రోహం చేయటమేనని సిఐటియుజిల్లా నాయకులు జీవీబీ కుమార్ ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను,రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపిల సంయుక్త కూటమి ప్రభుత్వం యధాతథంగా అమలు చేస్తూ దారుణంగా ప్రవర్తిస్తున్నారని జీవీబీ కుమార్ విమర్శించారు. అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ఒక్క కలం పోటుతో రద్దు చేశారని, కనీసమైన చర్చను సైతం అసెంబ్లీలో జరపకుండా ఏకగ్రీవంగా కార్మిక వ్యతిరేక తీర్మానాన్ని మూడు పార్టీల నాయకులు ఆమోదించారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న ఎనిమిది గంటల పని విధానం, ప్రతి ఐదు గంటల పనికి గంటసేపు విశ్రాంతి, వారానికి 48 గంటల పనిని 60 గంటలకు మార్చటం, ఓవర్ టైం కింద మూడు నెలలకు 75 గంటల నుంచి 144 గంటలకు పెంచటం వంటి చర్యలు పూర్తిగా యజమానులకు అనుకూలమైనవని కార్మిక వ్యతిరేక చర్యలని జీవీబీ కుమార్ అభివర్ణించారు. గతంలో మహిళలను రాత్రి షిఫ్ట్ లకు అనుమతించేవారు కాదని, ప్రస్తుతం ఈ విధానాన్ని రద్దు చేసి రాత్రంతా పని చేయించుకునే విధానాన్ని తీసుకువచ్చారని ఇది పూర్తిగా మహిళల పట్ల బాధ్యతా రాహిత్యాన్ని సూచిస్తున్నదని అన్నారు. కార్మికులకు వేతనాలు సరిపోవటం లేదని, పెరిగిన ధరలు వస్తున్న జీతాలకు 'హస్తమశకాంతం' తేడా ఉన్నదని వివరించారు. వేతనాల పెంపు గురించి, వారి జీవన పరిస్థితులు, ఆదాయం తదితర అంశాలు పై మాటమాత్రమైన చర్చ అసెంబ్లీలో లేకపోవడం అన్యాయమని అన్నారు. కూటమి ప్రభుత్వానికి కార్మికులపట్ల, కష్టజీవులు పట్ల ఉన్న శ్రద్ధ... ఏ పాటిదో దీన్నిబట్టి అర్థమవుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కార్మిక వర్గం బూర్జువా పార్టీల పట్ల ఉన్న భ్రమలు విడనాడి పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని, పూర్వీకులు పోరాడి సాధించిన హక్కులను పునరుద్ధరించుకోవాలని సీఐటీయూ జిల్లా జీవీబీ కుమార్ కోరారు.

# రోడ్డు మార్జిన్ ఆక్రమిస్తే చర్యలు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టెంబర్ 21)**

ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపులా స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ సిహెచ్ ప్రభాకరరావు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం సైకిల్ రైడింగ్ కార్యక్రమం చేపట్టి రహదారుల్లో రోడ్డు మార్జిన్ స్థలాన్ని ఆక్రమించి చిరు వ్యాపారాలు, తోపుడు బండ్లు నిలిపి వ్యాపారులు నిర్వహిస్తున్న వారిని హెచ్చరించారు. ఫుట్ పాత్ కు అవతల వైపు మాత్రమే పెట్టుకొని వ్యాపారాలు చేసుకోవాలి కానీ ఫుడ్ పాతులను ఆక్రమించి వాహన దారులను, ప్రజలను ఇబ్బంది పెట్టి ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి చౌడయ్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యలంక బీచ్ ఫెస్టివల్ పనులు వేగవంతంగా పూర్తి చేయించాలి

ఇంచార్జి జేసీ గంగాధర్‌గౌడ్





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 21)**

సూర్యలంక బీచ్ ఫెస్టివల్ నిర్వహణ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడు పేర్కొన్నారు. ఈ నెల 26 నుండి 28 వరకు సూర్యలంక బీచ్ ఫెస్టివల్స్ నిర్వహణకు విదులు కేటాయించిన అధికారులతో కలిసి ఆదివారం ఉదయం సూర్యలంక బీచ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను డిఆర్ఓ, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బాపట్ల జిల్లా,బాపట్ల మండలం సూర్యలంక బీచ్ నందు ఈ నెల 26 నుండి 28 వరకు బీచ్ ఫెస్టివల్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బీచ్ ఫెస్టివల్స్ నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారుల కు రకరకాల విదులు కేటాయించడం జరిగిందన్నారు.ఏ అధికారికి కేటాయించిన పనులను దగ్గర ఉండి పనులు పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు.పనుల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇంచార్జి జాయింట్ కలెక్టర్ వెంట బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, డిపిఓ ప్రభాకరరావు, డ్వామా పి డి.విజయలక్ష్మి, బాపట్ల,చీరాల ఆర్డీఓలు పి.గ్లోరియా, చంద్రశేఖర్ నాయుడు, డిఆర్డీఏ ఇంచార్జి పిడి లవన్న, వివిధ శాఖల అధికారులు, మండల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు ఉన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాలు

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 21)**



పట్టణంలోని బోసుబోమ్మ సెంటర్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పొట్టి నారాయణ తెలిపారు. అక్టోబర్ 2న విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకుని సెప్టెంబర్ 22న సోమవారం నుంచి ఆలయంలో విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# నిత్యావసర కిట్లు అందజేత





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**
ఒంగోలు లోని సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ లో మాన్ కైండ్ ఫార్మా కంపెనీ వారు ట్రస్ట్‌లో ఆశ్రయం పొందుతున్న వారికి నిత్యావసర కిట్లను ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి సిహెచ్ నాగరాజు మాట్లాడుతూ తాము వ్యాపారం రంగంతో పాటు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగం గానే కిట్లు అందచేయటం జరిగింది అని, భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ, డాక్టర్ గణపర్తి కమల హాసన్, షేక్ సర్దార్ భాష, పోకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే విజయ్ కుమార్

### మద్దిపాడు మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టెంబర్ 21)**
సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మద్దిపాడు మండలంలోని పార్టీ కార్యాలయంలో మద్దిపాడు మండలం పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు నాయకులు మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నటువంటివి వ్యక్తి ఎమ్మెల్యే విజయ్ కుమార్ అని అన్నారు. ఎమ్మెల్యే ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ జయంత్ బాబు, సీనియర్ నాయకులు ఘటినేని అయ్యన్న, కడియాల రఘుబాబు, నల్లూరి శ్రీనివాసరావు, మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మార్నేని రాఘవ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్, ముప్పా రవి, రాయపాటి శ్రీనివాసరావు, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు శుద్ధపల్లి నరసింహారావు, కావూరి విజయ్ రాజు, ప్రభాకర్ రెడ్డి, గడ్డం రవి, వడ్డంపూడి శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు, పెనుమాక సుధాకర్, సాయి, దాసరి రమేష్, అన్నమనేని సుబ్బారావు, మోపర్తి లాలు, మొనపాటి రామకృష్ణ, కృష్ణమోహన్ రెడ్డి, దాసరి అక్కయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపన కమ్యూనిస్టుల లక్ష్యం

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ సయ్యద్ యాసీన్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 21)**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25వ జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ నందు ఈనెల 21 నుండి 25 వరకు జరగనున్న సందర్భంగా జాతీయ సమితి పిలుపు మేరకు వాడవాడలా సిపిఐ జండా ఆవిష్కరణలు చేసే క్రమంలో కనిగిరి నియోజకవర్గ సమితి ఆఫీసు దర్శి భవన్ ఆవరణలో ఏర్పాటుచేసిన సిపిఐ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో వర్గ వర్ణ వివక్ష లేని ఆర్థిక అసమానతలు లేని సమ సమాజ స్థాపన కమ్యూనిస్టుల లక్ష్యమని ఆ లక్ష సాధనలో భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న పార్టీ జాతీయ 25వ మహాసభలు జయప్రదం కావాలని ఆయన అన్నారు. ప్రపంచంలో సామ్రాజ్యవాద అమెరికా ఇతర దేశాల మీద పెత్తనం సాధించేందుకు ఇతర దేశాల మీద దాడులు చేయటం వాటిని తన గుప్పెట్లు తీసుకొని ఆర్థిక మాంధ్యాన్ని తీసుకొచ్చి తద్వారా తన అధికారం చలాయించేదానికి ప్రయత్నిస్తున్నటువంటి విధానాలు మనం ఎప్పటికప్పుడు తిప్పుకొట్టాల్సినటువంటి అవసరం ఉందని అందులో భాగంగానే భారతదేశంలోని మోడీ ప్రభుత్వంతో అమెరికా దోబూచులాట ఆడుతుందని ,భారతదేశం పై తన తన గుత్యాధిపత్యాన్ని పెంచుకునే దిశగా పయనిస్తుందని కాబట్టి అమెరికాలాంటి పెట్టుబడి దారి వర్గానికి చెందిన క్యాపిటలిస్టు లకు వ్యతిరేకంగా అన్ని దేశాల్లో వామపక్ష ఎర్రజెండాలు ఎగరాలన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశంలో ఏనాడూ పోరాటం చేయని ఆర్ఎస్ఎస్ వాదులు ఇవాళ బీజేపీ ముసుగులో మతోన్మాదం పేరుతో మారణ హోమం సృష్టిస్తూ అధికారం చలాయిస్తున్నారని ,అంతేకాకుండా భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ,ఈ దేశాన్ని తాకట్టుపెట్టే క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటు పరం చేస్తూ తన అధికారాన్ని నిలబెట్టేందుకు మోడీ ప్రభుత్వం తప్పుడు విధానాలతో పరిపాలన కొనసాగిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఆపరేషన్ కగార్ పేరుతో మన్యం ప్రాంతంలో గిరిజన వాసులపై సాగిస్తున్న దమనకాండ ఏ మాత్రం హర్షనీయం కాదన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం చట్టం చేయకుండా, మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి వారి హక్కులను కాల రాచే విధంగా ప్రయత్నించినటువంటి మోడీ ప్రభుత్వం తన ఆశ నెరవేరకపోవడంతో కార్మిక వర్గాలు సాధించుకున్న 44 చట్టాలను తుంగలో తొక్కి నాలుగు కోడ్ లు గా మార్చి ఇవాళ కార్మిక కార్మిక వర్గ హక్కులను కాలరాచే ప్రయత్నం చేస్తుందన్నారు. దళితుల మీద మైనార్టీల మీద దాడులు జరుగుతుంటే కళ్ళు మూసుకుని యదేచ్చగా విదేశీ ప్రయాణాలు సాగిస్తున్నటువంటి మోడీ భారత ప్రధాని గా పరిపాలన సాగించే నైతిక హక్కులు కోల్పోయారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న పాలకులు సైతం మోడీకి సలాములు చేస్తూ తమ అధికారాన్ని నిలబెట్టుకొనే క్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక వర్గాల హక్కులను కాలరాస్తూ ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగిస్తున్నాయన్నారు.

పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చటం,నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించడం,విద్య, వైద్యం సామాన్యులకు అందులో అందుబాటులోకి తేవటం దళిత మైనార్టీ ప్రజలకు అండగా ఉంటూ కమ్యూనిస్టు పార్టీ ఈ వందేళ్ళ ప్రస్థానంలో అనేక త్యాగాలు చేసిందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల కోసం నిరంతరం పోరాటాలు సాగిస్తామని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వై రవీంద్రబాబు మాట్లాడుతూ గుజరాత్ లో అల్లర్లు సృష్టించి, తద్వారా అధికారం చేపట్టి, మతం ముసుగులో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ఆర్ఎస్ఎస్ అజెండాను అమలు చేస్తూ బిజెపి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో ఈ దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను తాకట్టు పెడుతూ ప్రైవేటు పెట్టుబడిదారులైన ఆదాని అంబానీ ఇలాంటి గుజరాత్తీయులకు ఈ దేశాన్ని అంకితం చేయ ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. దళిత మహిళల మీద అత్యాచారం జరిగితే కనీసం తొంగి చూడని భారత ప్రధాని నేడు మణిపూర్ పర్యటనకు వెళ్లటం శోచనీయమన్నారు. అచ్చేదిన్ ఆయేగి అంటూ తన మాయ మంత్రజాల మాటల గారడీలతో యువతను పెడ ద్రో పట్టిస్తూ ఓట్ల గారడీతో సీట్లు ప్రజలకు చేసుకుంటున్న మోడీ ప్రభుత్వం త్వరలో గద్ద దిగే పరిస్థితి వస్తుందన్నారు.

రాష్ట్రంలో గతంలో పాలన చేసిన జగన్ నేడు చంద్రబాబు పేదలకు అండగా నిలవకుండా బడా వ్యాపారాలకు పెత్తందారులకు మాత్రమే వత్తాసు పలుకుతున్నారని, 16 వేల పోస్టులు డీఎస్సీ ప్రకటించి ఏదో యువతకు మేమే అనేక ఉద్యోగాలు ఇచ్చే కాపాడమని చెప్పి బాకాలు ఉదూతున్నాయన్నారు. ఎక్కడైతే అవినీతి అక్రమాలు అరాచకాలు ఉంటాయో అక్కడ ఎర్ర జెండా పోరాడుతుందన్నారు. వందేళ్ళ ప్రస్థానం కలిగిన పోరాటాల పార్టీ ఒక్క సీపీఐ పార్టీ మాత్రమేనని భవిష్యత్తులో సిపిఐ సమసమాజ స్థాపన కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి. పి .రామారావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, సిపిఐ మండల నాయకులు , మౌలాలి, జిలానీ ఖాదర్ మస్తాన్,రైతు సంఘ నాయకులు గుజ్జుల బాల్రెడ్డి ఏఐటీయూసీ నాయకులు షేక్ ఖాసిం పీరా, నాసర్, కోటయ్య , రవి, ఖాదర్ వలి ,మహిళా సంఘం నాయకులు అంజమ్మ, షేక్.బషీరా , యువజన సంఘం నాయకులు పుట్ట సుబ్బారావు షేక్ మీరావలి, పూర్ణ చంద్ర రాజు, విద్యార్థి సంఘ నాయకులు సిహెచ్ పవన్ కళ్యాణ్ సయ్యద్ ఇఫ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం హనీఫ్ నగర్ స్తూపం వద్ద శాఖ కార్యదర్శి కామ్రేడ్ సయ్యద్ ఖాదర్ మస్తాన్, ఎలమంద రెడ్డి నగర్ వద్ద శాఖ కార్యదర్శి కామ్రేడ్ అంకమ్మ, ఏరువారిపల్లె గ్రామం పురుషోత్తం స్తూపం వద్ద శాఖ కార్యదర్శి ఉస్తెల వెలుగొండయ్య, హాజీస్ పురం గ్రామ సెంటర్ మహానంద రెడ్డి స్తూపం వద్ద ఆ శాఖ కార్యదర్శి కామ్రేడ్ జి తిరుపాలు సిపిఐ జండాలను ఆవిష్కరించారు.

# బొడ్డు రమేష్ యాదవ్‌ను సన్మానించిన పిన్నిక లక్ష్మీప్రసాద్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 21)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్సిపి కమిటీ సంయుక్త కార్యదర్శిగా నియామకం పొందిన అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ బొడ్డు రమేష్ యాదవ్‌కి మార్కాపురం బీసీ భవన్లో శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థాన కమిటీ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్, సభ్యులచే ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ ను కమిటీ సభ్యులు దుశ్శాలువలతో అభినందించారు. రాష్ట్రంలోనే పేరుగాంచినయాదవ శ్రేష్ట ,అనునిత్యం రాష్ట్రంలోని పలు ప్రాంతాల యాదవులకు స్పందనను తెలియజేస్తూ తగు సలహాలు సూచనలు ఇస్తూ కాటమరాజు దేవస్థానం అభివృద్ధితోపాటు శ్రీశైలం యాదవ నిత్య అన్నదాన సత్ర అభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందిస్తూ సలహాలు,సూచనలు చేస్తున్నటువంటి రమేష్ యాదవ్ అత్యంత సమర్థనీయుడని పిఎల్పి యాదవ్ పేర్కొన్నారు. తాను ,రమేష్ యాదవ్ , తిరుపతి లక్ష్మయ్య యాదవ్,పేరయ్య యాదవ్ ,మద్దుల వెంకట కోటయ్య యాదవ్ ,రామరాజు యాదవ్ ,గోరిపర్తి శ్రీనివాస్ యాదవ్ లాంటి అనేకమంది కాంబినేషన్లో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో తిరుగుతూ యాదవ కుల ఐక్యత కోసం వీలున్నన్ని సమావేశాలు నిర్వహించడం ద్వారా సంఘ సభ్యులను చైతన్య పరచడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ,తమతో పాటు అనేకమంది యాదవ పెద్దలు కలిసి రావడంతోనే ఇదంతా సాధ్యమైందని పిఎల్పి యాదవ్ తెలియజేశారు. త్వరలో జరగనున్నటువంటి ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమంలో కోస్తాంధ్ర ప్రాంతం నుంచి ఎంతో సహకారం అవసరముందని ,ఆ ప్రాంత యాదవుల యొక్క మనోభావాలను గౌరవిస్తూ యాదవుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ కాటమరాజు గంగాభవాని దేవస్థానం అభివృద్ధి కోసం బొడ్డు రమేష్ యాదవ్ ముఖ్య భూమిక పోషించాలని పిఎల్పి యాదవ్ కోరారు. రమేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి యాదవ సోదరులే కాకుండా వైఎస్ఆర్సిపి లో ఉన్నటువంటి యాదవ సోదరులు కూడా తనకు వచ్చినటువంటి పదవికి ఎంతో ఆనందంతో ఫోన్ల ద్వారా అభినందనలు తెలియజేశారని, ఈరోజు మా కుమారుని వివాహ పత్రిక ఇచ్చి ఆహ్వానించడానికి వచ్చిన సందర్భంగా మార్కాపురంలో కాటమరాజు ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు, అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ క్రమశిక్షణ సంఘం చైర్మన్ పి.ఎల్.పి. యాదవ్ ఆధ్వర్యంలో తనను సన్మానించడం జీవితంలో మర్చిపోనని ,తనకు ఈ పదవి రావడానికి కారణమైనటువంటి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ,యాదవ్ వంశ శ్రేయోభిలాషి శ్రీ కారుమూరి నాగేశ్వరరావు యాదవ్ గారికి,కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రాష్ట్ర వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు శ్రీ కైలే అనిల్ కుమార్‌కి, తనకు అండగా ఉన్నటువంటి యావత్తు రాష్ట్రంలోని యాదవ సోదరులందరికీ కూడా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాటమరాజు దేవస్థానం కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ ,కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్ ,ముఖ్య సలహాదారులు మెట్ల చెంచయ్య యాదవ్, ఉపాధ్యక్షులు బోరి గొర్ల గాలయ్య యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్ ,రమేష్ యాదవ్ తదితరులతో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రేపటి బంద్‌కు పిడిఎస్‌యూ సంపూర్ణ మద్దతు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**
రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.6400 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు రేపు తలపెట్టిన “ విద్యాసంస్థల బంద్ ” కు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పిడిఎస్ యూ ) సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ బందులో అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు,యాజమాన్యాలు, అసోసియేషన్ లు తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ తామ అధికారంలోకి వస్తే పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఫీజు బకాయిలను మాఫీ చేస్తామని, ఏ ఒక్క విద్యార్థికి అన్యాయం జరగనివ్వమని అని హామీ ఇచ్చారు... కానీ నేడు మాట తప్పి దాదాపు 6400 కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్లో ఉంటే, విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి కనబడలేదా అని ప్రశ్నించారు? మరొకవైపు ప్రభుత్వం “సూపర్ సిక్స్ –సూపర్ హిట్ “ సభల పేరిట కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను చెల్లించడంలో సవతి తల్లి ప్రేమ చూపుతుందన్నారు.. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలు చెల్లించాలని, లేదంటే రాబోయే రోజుల్లో విద్యార్థులతో కలుపుకొని, అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు.

## రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిసిన గోచిపాతల మోషే



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 21)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ బాబు సహకారంతో సాంఘీక సంక్షేమ శాఖామాత్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో కొండేపి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రారంభించడానికి, ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచితంగా ట్రై సైకిల్ పంపిణీ చేయడానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంశాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు నివాసంలో ఆదివారం నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్, టంగుటూరు మండల ఐటిడిపి ప్రధాన కార్యదర్శి పొనుగోటి చక్రవర్తి, ఏసుపోగు యోహాను, చాట్ల సంతోష్, తదితరులు ఉన్నారు.

## శ్రీ వేనూతుల కాటంరాజు గంగాభవాని దేవస్థానం కమిటీ ముఖ్యుల సమావేశం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 21)
ఆదివారం మార్కాపురం బీసీ భవన్ లో జరిగినటువంటి శ్రీ వేనూతుల కాటంరాజు గంగాభవాని దేవస్థానం కమిటీ ముఖ్యుల సమావేశంలో మాట్లాడుతున్నటువంటి చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్, ఆలయ ముఖ్య బాధ్యులు పిన్నిగల లక్ష్మీ ప్రసాద్ యాదవ్ ఆలయ పురోభివృద్ధి కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల కాటంరాజు గంగాభవాని దేవతల భక్తుల సహకారంతో వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్నటువంటి భక్తుల సహకారాన్ని కూడా తీసుకొని కోట్లాది రూపాయల వ్యయంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సహకారంతో పెద్ద స్థాయిలో ఆలయం నిర్మాణం చేయాలని గుమ్మా గంగరాజు తెలియజేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేని కారణంగా సోలార్ సిస్టం ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఏపీ ఫైబర్ నెట్ ద్వారా సెల్ ఫోన్ సిగ్నల్స్ ను కూడా వచ్చేలా ప్రయత్నం చేయాలని ఆయన తెలియజేశారు.. ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు కమిటీలో ఉన్నటువంటి బాధ్యులందరూ శ్రీ కాటమరాజు ఆలయం వద్దకు వెళ్లి అక్కడ జరుగుతున్నటువంటి కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ భక్తుల సౌకర్యార్థం చేయవలసినటువంటి ఏర్పాటు చేయాలని కోరారు. ఆలయానికి ఒక మేనేజర్ ను,ఇద్దరు వాచ్మెన్ లను ఏర్పాటు చేసుకొని ఆలయ పరిసరాల్లో భద్రత ఏర్పాట్లు చేయాలని వస్తున్నటువంటి భక్తులలో ఆలయ అభివృద్ధికి సహకరించే వారి దగ్గర నుండి చందాలు స్వీకరించాలని సమావేశంలో తీర్మానించడం అయినది. ఆలయం వద్ద ఆఫీసు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఆదివారం ఉదయం పెద్దారవీడు సబ్ ఇన్స్పెక్టర్ వారి తో మాట్లాడి ప్రతి ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక పోలీసు కానిస్టేబుల్ ఒక హెూంగార్డును ఏర్పాటు చేయడం ద్వారా ఆలయం వద్ద ఉన్నటువంటి మొక్కులు తీర్చుకునే ప్రాంతంలో హిందూ మత సాంప్రదాయం ప్రకారం గా జరుపుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది.

ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునే భక్తులు హిందూ సాంప్రదాయానికి భిన్నంగా కొందరు వ్యక్తులు వ్యవహరిస్తూ, ఇతర మతస్తుల యొక్క ఆచార వ్యవహారాలను అవలంబిస్తున్న విషయాన్ని కూడా పెద్దారవీడు ఎస్ఐ గారి దృష్టికి తీసుకుని వెళ్లి రిపోర్ట్ చేయడం జరిగినది అని గంగరాజు యాదవ్ తెలియజేశారు. ఈ విషయమై వేలాదిగా వస్తున్నటువంటి భక్తుల్లో తీవ్రమైనటువంటి వ్యతిరేకత ఉందని హిందూమత సాంప్రదాయం ప్రకారంగా జరగవలసినటువంటి ఆలయాల వద్ద పరమతస్తుల యొక్క ప్రమేయం చాలా ఇబ్బందికరంగా ఉందని కూడా ఎస్సై గారికి తెలియజేయడం జరిగింది. అందుకు సంబంధించి స్పందించినటువంటి పెద్దారవీడు సబ్ఇన్స్పెక్టర్ ప్రతి వారం తమ సిబ్బంది అక్కడ తగిన విధంగా బందోబస్తు నిర్వహిస్తారని హామీ ఇచ్చారన్నారు. భక్తులు ఎవరు కూడా కాటంరాజు గంగమ్మ దేవతలకు చెల్లించే మొక్కులు విషయంలో ఎటువంటి పరిస్థితులు కూడా హిందూ మత సంబంధమైనటువంటి ఆచార వ్యవహారాలను పాటించాలని ఇతరత్రా చర్యలు చేపట్టినచో కమిటీ వారు పోలీసు వారి సహకారంతో తగువిధంగా వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని కూడా తెలియజేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పరమతస్తులు చేస్తున్నటువంటి వివిధ హిందూ మత సాంప్రదాయ వ్యతిరేక కార్యకలాపాలను ఇకముందు చేయడానికి వీలు లేదని వారిని తీసుకుని వచ్చేటువంటి మొక్కులు తీర్చుకునే వారు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆలయం యొక్క పవిత్రతను కాపాడవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు, రియల్ ఎస్టేట్ యాదవ్, కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్, ఉపాధ్యక్షులు మెట్ల చెంచయ్య యాదవ్, సహాయ కార్యదర్శి బోరిగొర్ల గాలయ్య యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగం వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

## డిజెఆర్ ట్రస్టు సేవలు అనిర్వచనం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 21)
డిజెఆర్ ట్రస్టు ద్వారా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కుటుంబం చేస్తున్న సేవా కార్యక్రమాలను రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రశంసించారు. కీర్తిశేషులు దామచర్ల ఆంజనేయులు 18వ వర్ధంతి సందర్భంగా డిజెఆర్ ట్రస్ట్, రోటరీ క్లబ్ సంయుక్తంగా దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఘనవిజయం సాధించినా అప్పటి జిల్లా పార్టీ అధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సారధ్యంలో ప్రకాశం జిల్లాలో నాలుగు ఎమ్మెల్యే స్థానాలు సాధించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి ప్రకాశం జిల్లా పట్టుకొమ్మలాంటిదని హెూం మంత్రి అని అభివర్ణించారు. ప్రజాసేవతోపాటు దాతృత్వానికి మారుపేరు అయినా దామచర్ల కుటుంబం డిజెఆర్ ట్రస్టు ద్వారా మరింత విస్తృత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తోపాటు డిజెఆర్ ట్రస్టు ద్వారా అర్హులకు తమ శక్తిమేర సహాయ సహకారాలు అందిస్తున్న ట్రస్టు ఛైర్మన్ సతీమణి నాగసత్యలత, కుమార్తెలు అనీషా లక్ష్మి, తనూజా లక్ష్మిలను ప్రత్యేకంగా అభినందించారు. సుమారు 10 లక్షల రూపాయల విలువైన ట్రైసైకిళ్లను 60 మందికి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎం ఎం కొండయ్య, ముత్తుముల అశోక్‌రెడ్డి, దర్శి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, వై పాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, పిడిసిసి బ్యాంక్ పర్సన్ ఇన్‌ఛార్జి డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, పలువురు ప్రముఖులు ఒంగోలు టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు డాక్టర్ చాపల వంశీకృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)
స్థానిక ఒంగోలు రాజాపానగల్ రోడ్డులోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అందరికీ " శ్రీరామ్ ఆరోగ్య రక్ష " హెల్త్ కార్డ్ లు బహూకరించడం జరిగిందని, ఈ కార్డుల వలన విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు ఎప్పుడైనా ఆరోగ్యం బాగు లేనప్పుడు ఒంగోలు గుంటూరు రోడ్‌లోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత వైద్య సేవలు పొందవచ్చని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు కీళ్లు మార్పిడి శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, ప్రత్యేక అతిథిగా మండల విద్యాశాఖ అధికారి టీ కిషోర్ బాబు పాల్గొన్నారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాస్టర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ చాపల వంశీకృష్ణ పేద ప్రజలకు వైద్య పరంగానే కాకుండా, పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు బహుకరించడం, శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాల ద్వారా ట్యూషన్లు చెప్పించడం, అలాగే శ్రీరామ్ ఆరోగ్య రక్ష కార్డు ద్వారా పేద విద్యార్థులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత ఓపితోపాటు, రాయితీతో కూడిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. చాపల వంశీకృష్ణ సేవలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని, అటువంటి కార్యక్రమంలో తాను కూడా పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని కిరణ్ కుమార్ తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి కిషోర్ బాబు మాట్లాడుతూ చాపల వంశీకృష్ణ చేసే సేవా కార్యక్రమాలలో తాను కూడా పాల్గొని ఎంతో స్ఫూర్తి పొందుతున్నానని, సమాజానికి డాక్టర్ చాపల వంశీకృష్ణ సేవలు ఎనలేనివని కొనియాడారు. స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బారావు మాస్టర్ మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాలలకు డాక్టర్ చాపల వంశీకృష్ణ డాక్టర్ చాపల శాంత కుమారి దంపతుల సేవలు, వితరణ మరువలేనిదని తెలియజేశారు. అనంతరం డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా దాతలు బహూకరించిన కంప్యూటర్ ఓపెన్ చేయడం జరిగింది. అనంతరం పాఠశాల ఆవరణలో డాక్టర్ వంశీ కృష్ణ, ఎంఈఓ కిషోర్ బాబు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు గోపి పాల్గొన్నారు.



## మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 18వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

### ఘనంగా మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమం

### పాల్గొన్న రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 21)
మాజీ మంత్రి, ప్రకాశం జిల్లా పెద్దాయన దామచర్ల ఆంజనేయులు 18వ వర్ధంతిని పురస్కరించుకుని టంగుటూరు మండలం మర్లపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని దామచర్ల ఆంజనేయులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఇతర ప్రజా ప్రతినిధులు కలిసి నందమూరి తారక రామారావు, పరిటాల రవీంద్ర, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలుగు ప్రజల గుండెల్లో చెరిగిపోని ముద్ర వేసిన మహా నేతలు నందమూరి తారక రామారావు, పరిటాల రవీంద్ర, దామచర్ల ఆంజనేయులు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగు ప్రజల కోసం నందమూరి తారకరామారావు చేసిన సేవలు తెలుగు ప్రజలు ఏప్పటికీ మర్చిపోలేరన్నారు. పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి పరిటాల రవీంద్ర అని అన్నారు. జీవితాంతం ప్రజల సేవలో అంకితమైన ప్రకాశం జిల్లా పెద్దాయన దామచర్ల ఆంజనేయులు నిస్వార్థ సేవలు మనందరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.



## సీపీఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 21)
సీపీఐ 25వ జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్‌లో జరుగుతున్నాయి. ఈ మహాసభలును విజయవంతం చేయాలని ఆదివారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయం ముందు సీపీఐ జెండా ను సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేవీ కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, మండల సహాయ కార్యదర్శి ఎర్రజర్ల శివయ్య, గంగాపాలెం శాఖ కార్యదర్శి మొగిలి వెంకటేశ్వర్లు, ఆవుల వేగయ్య, వీరాయపాలెం శాఖ కార్యదర్శి నల్లబోతుల యోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంకొండ ఫార్మసీ కాలేజీలో సేవా కార్యక్రమాలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 21)**

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలలో భాగంగా పొదిలి కంభాలపాడు బెల్లంకొండ ఫార్మసీ కాలేజీలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులు, మహిళలు, ఉపాధ్యాయినిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, వాటి ప్రయోజనాలను వివరించారు. బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ మోడీ మహిళల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్లు, బేటీ బచావో, బేటీ పడావో ద్వారా బాలికల విద్యాభివృద్ధి, సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆర్థిక భద్రత, స్టాండప్ – స్టార్టప్ ఇండియా ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు అందించటం వంటి పథకాలు చారిత్రాత్మక నిర్ణయాలు" అని తెలిపారు. అదేవిధంగా, "స్వస్త్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ ద్వారా మహిళల ఆరోగ్యం, కుటుంబ సశక్తతను ప్రధానంగా ముందుకు తెచ్చారు. ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొన్నారు. విద్యార్థినులను ఉద్దేశించి 'మీరు కేవలం చదువులోనే కాకుండా, జీవితంలోని ప్రతి రంగంలో ముందుకు రావాలి. ఆత్మవిశ్వాసం, కృషి, అవకాశాల వినియోగం మీ భవిష్యత్తును బలపరుస్తుంది" అని ప్రోత్సహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న విద్యార్థినులు, మహిళలు మోడీ పథకాల పట్ల ఆసక్తి కనబరిచి, అవగాహన పెంచుకున్నారు. బెల్లంకొండ విజయలక్ష్మి ప్రసంగం విద్యార్థినులకు ప్రేరణగా, మహిళలకు ఉత్సాహాన్ని నింపిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా షేక్ కాలేషా నియామకం

### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యువనేత విగ్నేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాలేషా



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 21)**

పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా షేక్ కాలేషా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆయన కుమారుడు యువ నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డికి, పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు మీకు మంచి పేరు తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. మీ ఆశీస్సులు ఎల్లవేళలా తన పై ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.



# మహిళా సాధికారత మాటల్లో కాదు చేతల్లో చూపాలి

## యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు










**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 21)**

మహిళా సాధికారత మాటల్లో కాదు చేతల్లో చూపాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పొదిలి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా మహిళా ఉపాధ్యాయ చైతన్య సదస్సు జిల్లా మహిళా సహదీక్షరాలు జి ఉమామహేశ్వరి అధ్యక్షతన స్థానిక సాయి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముందుగా జాతీయ జెండాను డి గురువమ్మ, ఎస్‌టిఎఫ్ఐ జెండాను పి రాజ సులోచన, యుటిఎఫ్ జెండాను ఉమామహేశ్వరిలు ఆవిష్కరించి జండా వందనం చేశారు. అనంతరం జరిగిన సదస్సులోయూటీఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళ సాధికారత గురించి అనాది నుండి నేటి పాలకులు వరకు మాటలు చెబుతున్నారు గాని చేతుల్లో చూపడం లేదన్నారు. మహిళలను విలాస వస్తువుగా చూస్తున్నారు తప్ప వారికి ఎలాంటి భావ స్వేచ్ఛ ప్రకటన, ఆర్థిక స్వాలంబన, తగిన గుర్తింపు ఇవ్వలేదన్నారు. మహిళ సాధికారత కోసం మహిళా ఉపాధ్యాయులు మరియు యుటిఎఫ్ కార్యకర్తలు అందరూ పాఠశాలలకు వెళ్లినప్పుడు కులము, మతము, ప్రాంతము, లింగభేదం చూడకుండా మంచి బోధనా పద్ధతుల ద్వారా పేద విద్యార్థులకు విద్య అందించాలన్నారు. విద్యార్థుల్లో మంచి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ప్రశ్నించే తత్వాన్ని పెంచాలని సూచించారు. అనాది కాలము నుండి నేటి వరకు బ్రిటిష్ కాలంలో మరియు స్వాతంత్రం అనంతరం నేటి పాలకులు విద్యారంగంపై అనేక కమిషన్లు ఏర్పాటు చేశారన్నారు. రాధాకృష్ణ కమిషన్, మొదలియార్ కమిషన్, రామమూర్తి కమిషన్, 1986 జాతీయ విద్యా విధానం పై కమిషన్ ల అన్నిటిలో కొఠారి కమిషన్ కామన్ స్కూల్ సిస్టం ప్రవేశపెట్టాలని సిఫారసు చేశారన్నారు. రాష్ట్ర బడ్జెట్లో 30%, కేంద్ర బడ్జెట్లో 6% నిధులు విద్యా రంగానికి కేటాయింపులు చెయ్యాలని పై కమిషన్ సిఫార్సు చేసిందని, అయితే పాలకులు విద్యారంగం మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తూ నిధులను చాలా తక్కువగా కేటాయింపు చేస్తున్నారన్నారు. దీంతో దేశంలో మహిళ అక్షరాస్యత ఒకసారి నిశితంగా పరిశీలిస్తే దేశ పాలకులు అనుసరిస్తున్న విధానాలు ఎలా ఉన్నాయో కూడా మన అందరికీ అర్థమవుతాయన్నారు. యుటిఎఫ్ కార్యకర్త అంటే ఒక మంచి ఉపాధ్యాయులుగా పిల్లలకు చక్కగా



బోధించిన తర్వాతే మంచి కార్యకర్తగా నాయకుడిగా ఎదుగుతాడన్నారు. ఉపాధ్యాయులకు కులము మతము భాష లింగము భేదము లేకుండా మనమంతా భారతీయులం అనే భావనతోనే బోధించాలన్నారు.


రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయినా కూడా కేవలం ఉపాధ్యాయులకు జీతం మాత్రమే ఒకటో తేదీన చెల్లిస్తుందని, 11వ పిఆర్సి బకాయిలు గాని, డిఏ బకాయిలు గాని, సరెండర్ లీవ్ గాని అదే విధంగా ఉపాధ్యాయులు దాచుకున్న ఏపీ జి ఎల్ ఐ జడ్పిపిఎఫ్ సొమ్ములను ఇవ్వకుండా, రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు గ్రాట్యూటీ ఎన్కాష్మెంట్, కామ్యుటేషన్ మొదలగు సుమారు 30 వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని వీటి మీద తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించాలన్నారు. 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ పునరుద్ధించాలని సిపిఎస్ ను రద్దుచేసి ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరికీ పాత పెన్షన్ ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల మీద బోధనేతర పనులు ఎక్కువగా ఉన్నాయని బడుగు బలహీన వర్గాల పిల్లలకు చదువులు చెప్పనీకుండా ప్రభుత్వం ఆన్లైన్ వరకు ఎక్కువ చేసిందని దీని వెంటనే తగ్గించాలని ఎంటిఎస్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ చేసి 62సంవత్సరాల సర్వీసు కల్పించాలని ప్రభుత్వానికి కోరినారు. 12వ పిఆర్సి కమిషన్ వెంటనే వేయాలని 30 శాతం ఐ. ఆర్. ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిని మాట్లాడుతూ మహిళ సాధికారత రావాలంటే మన పిల్లలను చక్కగా పెంచగలిగితే వాళ్లు దేశానికి ఉపయోగపడితే అప్పుడు మంచి పౌర సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ నిర్మాణంలో అమ్మ బాధ్యత ముఖ్యమైనదని తల్లిదండ్రులు ఆడపిల్లలకు సమాన అవకాశాలు ఇవ్వాలని, పిల్లలకు ఆస్తులు ఇవ్వవలసిన అవసరం లేకుండా పిల్లలే వాళ్ళ ఆస్తులుగా తయారు చేయాలన్నారు. బడి అనేక విషయాలు నేర్పుతోందని కానీ ఆ బడిలో చదువుతో పాటు సంస్కారం విద్యతో పాటు వినయం అందించాలని కానీ నేడు సాక్షరుల తయారు చేస్తుందని విద్యావంతులం తయారు చేయడం లేదని నేటి విద్యా వ్యవస్థ ఆ విధంగా రూపకల్పన చేశారని అన్నారు. ఈ సదస్సుకు విచ్చేసిన యుటిఎఫ్ కార్యకర్తలందరికీ భోజన ఏర్పాట్లు చేసిన భోజన దాత శ్రావణి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సమాజం కోసం మహిళ ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తారని, అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా ఉత్తమమైనదని ఒక మంచి డాక్టర్, ఇంజనీర్, రాజకీయ నాయకున్ని, ఆఫీసర్ని, కలెక్టర్ ను తయారు చేసే వృత్తి అని కొనియాడినారు. జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు గారి నాయకత్వంలో ముందుగా సాయి కళ్యాణ మండపం నుండి చిన్న బస్టాండ్ పెద్ద బస్టాండ్ మిగతా ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి, జిల్లా సహాధ్యక్షుడు ఐవి రామిరెడ్డి జిల్లా కోశాధికారి ఎన్ చిన్నస్వామి జిల్లా జిల్లా కార్యదర్శి పి బాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్కే ఖాజా రహమతుల్లా, పి రాజ సులోచన, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ ఉమామహేశ్వరి జిల్లా కార్యదర్శి ఎం సంధ్యారాణి, మూడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ సత్యనారాయణ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, కె నాసర్ మొహమ్మద్, సిహెచ్ కోటేశ్వరరావు, బి బుజ్జిబాబు, లింగయ్య, కామేశ్వరరావులు పాల్గొన్నారు.

# విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీస్తున్న బాలవిహార్ శిక్షణ తరగతులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 21)**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, చిన్మయ మిషన్ సంయుక్తంగా శ్రీగిరి గో క్షేత్ర భవనంలో గత నెల రోజులుగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న బాల విహార్ శిక్షణ తరగతులు విద్యార్థులను బాల సాహిత్యవేత్తలుగా, సాంస్కృతిక రాయబారులుగా, సనాతన ధర్మ పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దుతున్నాయి. ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్నప్పటికీ మాతృ భాష తెలుగులో చక్కగా మాట్లాడుతూ కథలను చెబుతూ, అంత్యాక్షరి పోటీలో ఉత్సాహంతో పాల్గొంటూ , భగవద్గీత శ్లోకాలను అప్పగిస్తూ, బొమ్మల రామాయణం పుస్తకంలోని బొమ్మలకు రంగులు అద్దుతూ మేటి చిత్ర కారులను తలపిస్తూ రేపటి తరం ఆశాజ్యోతులమని వారు నిరూపిస్తున్నారు. విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసే విధంగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్వాహకులు, చిన్మయ మిషన్ ప్రతినిధులు చేస్తున్న కృషిని విద్యార్థుల తల్లిదండ్రులుఅభినందిస్తున్నారు. ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవనంలో జరిగిన శిక్షణ తరగతులను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, ధర్మకర్తల మండలి ప్రతినిధులు, చిన్మయ మిషన్ ప్రబోధకులు పర్యవేక్షించారు.






On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు అంగన్వాడీలు సమరశీల పోరాటం సాగించాలి






## ఐక్య ఉద్యమాల ద్వారానే హక్కుల సాధన
## ఉద్యోగ, కార్మిక, కర్షక ఐక్య సంఘటన సాధించాలి
## అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహా సభలో
## ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎ ఆర్ సింధు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు అంగన్వాడీలు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎఆర్ సింధు పిలుపునిచ్చారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఒంగోలు కొత్త మార్కెట్ సెంటర్ వద్ద జరిగిన బహిరంగ సభలో ఆమె ముఖ్యవక్త గా మాట్లాడారు. అంగన్వాడీ సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు జి బేబి రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో సింధు మాట్లాడుతూ తనకు తాను విశ్వగురు గా ప్రకటించుకున్న మోడీ దేశం వికసిత్ భారత్‌గా వెలిగిపోతుందని, ఆయన అడుగుల్లో నడిచే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం స్వర్ణాంధ్ర గా వికసిస్తుందని చెప్పుకునే నేతలు దేశంలో పోషకాహారం అందని 80%, ప్రజల గురించి, 50% పోషకాలు అందని బాలల గురించి, రక్తహీనతకు గురవుతున్న 70% మహిళల గురించి, ఏటా మరణిస్తున్న 75 లక్షల మంది బాలల గురించి, ప్రతి రోజూ పౌష్టికాహారలోపంతో మరణిస్తున్న 70వేల పసికందుల గురించి జవాబు చెప్పాలని నిలదీశారు. కేవలం గౌరవ వేతనం పొందుతూ దేశ వ్యాప్తంగా పేదలకు పోషకాహారం అందిస్తూ సామాజిక భాధ్యతగా సేవ చేస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం తో పాటు తగిన గౌరవం దక్కాలంటే ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వేతనాలు అమలు లో ఒక్కో రాష్ట్రం ఒక తీరుగా




చెల్లిస్తున్నారని,గుజరాత్ లో కార్యకర్తలు 24800, హెల్పర్లకు 20వేల కోర్టు ద్వారా సాధించిన వైనాన్ని గుర్తు చేశారు. ప్రతి వ్యక్తికి పోషకాహారం, విద్య, వైద్యం వంటి ప్రాథమిక అవసరాలు కల్పించవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస లో మిడ్ డే మీల్‌లో, రేషన్‌లో కోత విధిస్తున్నట్లు దుయ్య బట్టారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ నెలలో కేంద్ర మంత్రుల నివాసాల వద్ద పది రోజులు పాటు ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎస్మా వంటి నిర్భంధాలు ఎదిరించి ఎన్నో విజయాలు సాధించిన ఉద్యమ స్ఫూర్తితో అంగన్వాడీలు స్కీమ్ వర్కర్స్, ఎదుర్కొటున్న సమస్యల పై సమరశీల పోరాటం సాగించాలని పిలుపు నిచ్చారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి తడియరాదన సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 21)**

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి తడియరాదన సంఘం వారి ఆధ్వర్యంలో ఒంగోలులో ఉపాస్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించారు. వైద్య శిబిరం నందు సుమారు 250 మందికి బి పి, షుగర్, ఈసిజి, పిఎఫ్‌టి పరీక్షలు నిర్వహించారు. మెగా వైద్య శిబిరం నందు ఉపాస్ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ప్రకాష్ చవల ఎముకలు కీళు, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, డాక్టర్ శ్రీధర్ చివుకుల గుండె సంబంధ వైద్య నిపుణులు, ఇంటర్వెన్షనల్ కార్డియాలిజిస్టు, డాక్టర్ జయవర్ధన్ ఉల్చి ఎండోక్రినాలోజిస్ట్, డాక్టర్ ఎస్ రాధా, ప్రముఖ ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణులు, డాక్టర్ మహేష్ వేమవరపు, సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు పాల్గొన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించనవారిని పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. వైద్య శిబిరం నందు సుమారు 120 మందికి కంటి సంబంధ విజన్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా సాధారణ, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించుట కొరకు ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్ నందు యెన్ టి ఆర్ వైద్య సేవ, ఈ హెచ్ ఎస్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్టు ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్ తెలియ చేశారు. ఈ వైద్య శిబిరం నందు పాల్గొన్న వారికి 15 రోజుల ఉచిత ఓపి, నిర్ణీత వైద్య పరీక్షల పై 50% రాయితీ ఇస్తున్నట్టు హాస్పిటల్ వర్గాలు తెలియజేశారు. వైద్య శిబిరం నందు టి రామకృష్ణ, పి విజయ కృష్ణ, పి అశోక్, కుమార్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా, డీఏపీ పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు

## కొరత మాట వినిపించకుండా అధికారులు సర్దుబాట్లు చేయాలి
## పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారులకు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశం




**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టెంబర్ 21)**

వినుకొండ నియోజకవర్గం, పల్నాడు జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత అన్న మాట వినిపించ కూడదని, యూరియా, డీఏపీ పక్కదారి పట్టించేవారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన ఎరువుల విషయంలో ఎవరు తప్పు చేసినా, ఏ పార్టీ వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దేవుడి దయతో ఈసారి వర్షాలు బావుండి, ముందే సీజన్ ప్రారంభమైందని ఆ మేరకు ఏ ఊరికి ఎంత ఎరువులు అవసరమో అంతంత మేర నిల్వలు ఉంచాలని తేల్చిచెప్పారు. ఇదే విషయంపై ఆదివారం జిల్లా, నియోజకవర్గ వ్యవసాయ శాఖ అధికారులతో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి సమీక్ష నిర్వహించారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. రైతు ఎన్ని ఎకరాలు పంటవేస్తే అన్ని ఎకరాలకు యూరియా, డీఏపీ అందించేలా అధికారులు సన్నద్ధం కావాలన్నారు. గ్రామాల పరిమాణం. ఆర్బీకేల్లోని వివరాలు బట్టి నిల్వలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే పంటలు వేసిన వారికి, దుక్కి వేసుకుందామని చూస్తున్న వారిలో ఎవరికీ ఎరువుల కొరత రానివ్వొద్దని సూచిం చారు. ఈ సందర్భంగా మాట్లాడిన పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు అన్ని గ్రామాలతో పాటు సొసైటీల్లోనూ కావాల్సిన ఎరువుల నిల్వలు ఏర్పాటు చేశాం. ఏదైనా గ్రామాల్లో ఇబ్బంది ఉంటే దగ్గర్లోని సొసైటీల్లో తీసుకోవచ్చన్నారు. రైతుల అవసరాలు గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ఆ గ్రామాలకు లోడ్లు పంపిస్తున్నామన్నారు. అధికారులంతా సమన్వయం తో పనిచేస్తున్నామన్నారు. డీఏపీ పరంగా ఎక్కడా సమస్య లేదని, యూరియా విషయంలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ వ్యవసాయ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ రవికుమార్, వినుకొండ వ్యవసాయ అధికారి వరలక్ష్మి, బొల్లాపల్లి వ్యవసాయ అధికారి అబ్బూరి అంకారావు, ఈపూరు వ్యవసాయ అధికారి రామారావు, నూజెండ్ల వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్ పాల్గొన్నారు.



# విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 21)**

టంగుటూరు మండలం మర్లపాడు గ్రామంలో ఆదివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు, పరిటాల రవి, దామచర్ల ఆంజనేయులు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవి కుమార్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షులు కాకాని రామాయపట్నం పోర్టు పర్యటన

## కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 21)**

కందుకూరు నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ రామాయ పట్నం ఓడరేవు పనులను మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి పరిశీలించనున్నారని కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 23వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు రామాయపట్నం పోర్టును సందర్శిస్తారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా భోజన ప్యాకెట్స్ అందజేసిన బి ఎన్ టీం, పియస్ఆర్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు,సెప్టెంబర్ 21)**

సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు నగరంలో బిఎన్ టీం ఆధ్వర్యంలో పేదలకు భోజనాలు పొట్లాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, (పియస్ఆర్) చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గం అభివృద్ధి చేస్తూ, ప్రజలు మన్ననలు పొందిన వ్యక్తి విజయ్ కుమార్‌ని వారి పుట్టినరోజు సందర్భంగా పేదలకి భోజనాలు పంచిపెట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మందపల్లి శీను, రవి, కొణిజేటి ధనుష్, పల్లపోతు సాయి, చరణ్, గట్టుపల్లి శివారెడ్డి, నాగేశ్వరావు, నాగరాజు, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.